RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
తెలంగాణ తల్లి
Epaper.Telanganapatrika.in
18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :268 శనివారం , జనవరి 24, 2025, పేజీలు -20 వెల :5/-



## నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

**ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే 2

## వ్యవసాయం ఓ విజ్ఞానం

**జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్**

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు**

**సూర్యాపేటలో పలు కర్యాక్రమాలకు హాజరు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ -మిగతా12లో



## ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ

**దాదాపు 7 గంటలపై పలు రకాలుగా ప్రశ్నలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ ముగిసింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి దాదాపు 7 గంటల పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన విరాళాలు, ఎలక్టోరల్ బాండ్లు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు వ్యాపారవేత్తలు,రాజకీయ నేతల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి కేటీఆర్‌పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. అలాగే ఈ కేసులో -మిగతా2లో


## కార్తీకదీపం సరే... ముందు బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి



- కేటీఆర్ వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఫైర్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలని వ్యాఖ్య
- కవితను చెల్లెలుగా గౌరవిస్తానన్న పీసీసీ చీఫ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. ఈరోజు మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన... వ్యక్తిగత హననం జరుగుతోందని కేటీఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. -మిగతా2లో

## మేడారంలో జనజాతర




**ప్రత్యేక రైల్కను నడపనున్న దక్షిణమధ్య రైల్వే**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సమ్మకక్క సారలమ్మ జాతరకు మేడారం జనసంద్రంగా మారుతోంది. జాతర ప్రారంభానికి ముందు జనం తండోపతండాలుగా వస్తున్నారు. వాహనాల రద్దీ పెరిగింది. ఇప్పటికే ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇప్పుడు దక్షిణమధ్య రైల్వే కూడా వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, -మిగతా2లో

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎంపీ చామల లేఖ..

**లేఖలోని ప్రధాన డిమాండ్లు ఇవే..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. -2లో

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

**రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి 2

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

**మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా అని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చా ర్జి మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ బై పోల్, సర్పంచ్ ఎన్నికల తర్వాత పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చిందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి, జిన్నారంలో మంత్రి -మిగతా2లో

## జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత



**అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట**

**కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించిన ఎమ్మెల్యే**

2

బీఆర్ఎస్ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకుల అభ్యంతరం

## గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

**యూపి, గుజరాత్‌లో స్కూళ్లకు బెదిరింపు కాల్స్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ 2లో



## మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు



**చెప్పడానికి..చేయడానికి ఏమీలేక విమర్శలు ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి -మిగతా2లో

## టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ



**ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం**

**కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ -2లో

## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్



- -సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
- -రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా
- -కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం
- -మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు 2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

# నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

**-మొదటిపేజీ తరువాయి:** అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీవ సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు. ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ

**-మొదటిపేజీ తరువాయి:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు వ్యాపారవేత్తలు, రాజకీయ నేతల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి కేటీఆర్‌పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. అలాగే ఈ కేసులో నిందితుడు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, కేటీఆర్‌ను కలిపి గంట పాటు విచారణ చేసినట్లు సమాచారం. సిట్ విచారణ అనంతరం కేటీఆర్ నేరుగా తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అగ్రనేతలు హరీష్ రావు, కేటీఆర్ విచారణ ముగియడంతో తదుపరి వంతు కేసీఆర్‌దేనని రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు 22 సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు జూబ్లీహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి అధికారులు నోటీసులు అందజేశారు.

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎంపీ చామల లేఖ..

**-మొదటిపేజీ తరువాయి:** నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ విచారణను పరిమితం చేయొద్దని కోరారు. సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక ప్రక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే దిశగా, గత పదేళ్లుగా టెండర్ల కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, వాటిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత, ప్రజాహితాన్ని కాపాడటం అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్ల ప్రక్రియలను ఈ ఉన్నత స్థాయి విచారణ బృందం పరిధిలోకి తీసుకురావాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

**-మొదటిపేజీ తరువాయి:** ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, తాను చేయించిన సర్వేలో పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తేలిందన్నారు. అభ్యర్థుల ఎంపిక సక్రమంగా జరగాలన్నారు. టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అలాంటి వారికి భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని, అందరూ కలిసి పార్టీ అభ్యర్థులను గెలిచింపుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న మంత్రి.. ఇండ్ల విషయంలో గత ప్ర భుత్వం ప్రజల్ని మోసం చేసిందని విమర్శించా రు. ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు 6 గ్యారంటీల గురించి వివరించాలన్నారు. మహిళలకుకు పెట్రోల్ బంకులు శాంక్షన్ చేయిస్తామన్నారు. ఎదుటి పార్టీ విమర్శలకు గట్టి కౌంటర్‌అవ్వాలని సూచించారు. పఠాన్ చెరులో పోల్ మేనేజమెంట్ సరిగా లేక ఓడిపోయామన్నారు. కార్మికుల వైపే కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

# జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జనగామ పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సీతక్క, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుల మధ్య మాటల యుద్ధం జరిగింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం సీతక్క, పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కాదని, ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాల్లో ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మరోవైపు, కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించగా, ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య వాగ్వాదం, తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేయగా, బీఆర్ఎస్ శ్రేణులు 'జై పల్లా' అంటూ ప్రతి నినాదాలు చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఇలాంటి బెదిరింపు కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, సంఘ విద్రోహులు సహా కొంతమంది ఆకతాయిలే ఇలాంటి కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సదరు బెదిరింపు కాల్, ఇ-మెయిల్ ఎక్కడ నుంచి వచ్చాయన్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఐటీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

# కార్తీకదీపం సరే... ముందు బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

**-మొదటిపేజీ తరువాయి:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం అలీబాబా-420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్‌లా మారిందన్నారు. ఆరనీకుమా ఈ కార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోవాలని సెటైర్లు వేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలా తీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్‌ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బీజేపీ నేతలపై ఉన్న ఈడీ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని, అలాంటప్పుడు సినిమా వాళ్ల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సినీ తారల ఫోన్లు ట్యాప్ చేయడం వెనుక ఉద్దేశం ఏంటని నిలదీశారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కల్వకుంట్ల కవితను తాను ఎప్పుడూ చెల్లెలుగానే గౌరవిస్తానని, ఆమె ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నందుకు స్వాగతిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

# మేడారంలో జనజాతర

**-మొదటిపేజీ తరువాయి:** ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు దక్షిణమధ్య రైల్వే మేడారం జాతర ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నడుపనుంది. రాష్ట్రంలోని సికింద్రాబాద్, మంచిర్యాల్, సిరిపూర్‌కాగజ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాల నుంచి మేడారం జాతర ప్రత్యేక రైళ్లు వరంగల్, కాజీపేటల వరకు నడుస్తాయని దక్షిణమధ్య రైల్వే ముఖ్య పౌరసంబంధాల అధికారి ఎ.శ్రీధర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు నడిచే మేడారం జాతర ప్రత్యేక రైళ్లు పూర్తిగా అన్ రిజర్వుడ్ జనసాధారణ రైళ్లని జాతర వెళ్లే భక్తులు ఈ రైళ్లను వినియోగించుకోవాలని కోరారు. ఇవి ఆయా మార్గాల్లోని అన్ని స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. ఈనెల 28, 30, ఫిబ్రవరి 1 తేదీల్లో సికింద్రాబాద్ -మంచిర్యాల్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు కాజీపేట మీదుగా కాజీపేట మీదుగా నడుస్తాయి. సికింద్రాబాద్-మంచిర్యాల్ రైలు(07495) ఉదయం 5.45 గంటలకు సికిందరాబాద్‌లో బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 1.30 గంటలకు మంచిర్యాల్ చేరుకుంటుంది. తిరిగి అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మంచిర్యాల్-సికిందరాబాద్ రైలు (07496) మంచిర్యాల్‌లో బయలుదేరి రాత్రి 8 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికిందరాబాద్ చేరుకుంటుంది. నెల 29, 31 తేదీల్లో సికింద్రారాబాద్-సిరిపూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ మేడారం (07497/07498) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి, ఈ తేదీలలో మేడారం జాతర ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి ఉదయం ఉదయం 5.45 గంటలకు బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 2 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్ చేరుకుంటాయి. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్‌లో బయలుదేరి రాత్రి 7.45 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటాయి. నిజామాబాద్-వరంగల్- నిజామాబాద్ మేడారం జాతర ప్రత్యేక రైళ్లు (07498/07499) ఈ నెల 28 నుంచి 31 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు నిజామాబాద్‌లో ఉదయం 7.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2.40 గంటలకు వరంగల్‌లో బయలుదేరి అదే రాత్రి 10.30 గంటలకు నిజామాబాద్ చేరుకుంటాయి. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఖమ్మం-కాజీపేట- ఖమ్మం మేడారం ప్రత్యేక రైళ్లు (07503/07504) ఉదయం 10 గంటలకు ఖమ్మంలో బయలుదేరి మధ్యాహ్నం 12.50 గంటలకు కాజీపేట చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాజీపేటలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ఖమ్మం చేరుకుంటాయి. ఆదిలాబాద్-కాజీపేట (07501)మేడారం జాతర ప్రత్యేక రైలు ఈ నెల 28న రాత్రి 11.30 గంటలకు ఆదిలాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు (29 తేదీ) ఉదయం 11.45 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. అలాగే కాజిపేట-ఆదిలాబాద్ (07502)మేడారం ప్రత్యేక రైలు ఈ నెల 29వ తేది మధ్యాహ్నం 1.15 గంటలకు కాజీపేటలో బయలుదేరి మరుసటి రోజు (30వ తేదీ) తెల్లవారు జామున 4 గంటలకు ఆదిలాబాద్ చేరుకుంటుంది.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

**-మొదటిపేజీ తరువాయి:** ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క - సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు

**-మొదటిపేజీ తరువాయి:** మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్‌మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కొ?న్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు. జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**-మొదటిపేజీ తరువాయి:** సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

**-మొదటిపేజీ తరువాయి:** ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్ట్లు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# బాసరలో కనులపండువగా వసంత పంచమి వేడుకలు





**-కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 23 తెలంగాణ పత్రిక

చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత పంచమి పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనానికి ముందు, కలెక్టర్ తన కుమార్తెకు ఆలయ మండపంలో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ క్యూలైన్లను పరిశీలించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి, దర్శన ఏర్పాట్లపై ఆరా తీశారు. ముఖ్యంగా చిన్న పిల్లలతో వచ్చే భక్తులకు పాలు, తాగునీరు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగళ్ళ నిర్వహణతో అదనపు ఆదాయం

కరీంనగర్ టౌన్,జనవరి23(తెలంగాణ పత్రిక)

వారసంత(అంగడి)లనిర్వహణతోగ్రామపంచాయతీలకుఅదనపుఆదాయంసమకూరుతుందనిమానకొండూరుఎమ్మెల్యేడాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూరు మండలం రంగపేట గ్రామంలోని సీడ్ ప్రాసెసింగ్ ప్లాంటు సమీపంలో శుక్రవారం పశువులవారసంతనుఆయనప్రారంభించారు. ఈసందర్భంగాఎమ్మెల్యేడాక్టర్సత్యనారాయణమాట్లాడుతూ పంచాయతీలకుఅదనపుఆదాయంసమకూర్చేమార్గాలనుఅన్వేషించాలని,సర్పంచులువారసంతలనిర్వహణపై దృష్టి సాధించాలని ఆయనకోరారు.వారసంతలో పశువులు,మేకలు,గొర్రెలు,కోళ్లక్రయవిక్రయాలు జరుపుకోవడానికిఅనుగుణంగాఅన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకుసూచించారు.వారసంతలవల్ల అమ్మకం, కొనుగోలుదారులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.వారసంతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి వరలక్ష్మి, ఎంపీవో ఎస్ సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రేమిడి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, సర్పంచులు కొత్త రామిరెడ్డి, కిషన్ రావు, బొట్ల కిషన్ తోట శ్రీనివాస్, మ్యాడ తిరుపతి రెడ్డి పాకాల వందనం, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి, సహదేవ్,బాపురావు, మడుపు ప్రేమ్ కుమార్,తాళ్లపల్లి నరేష్,కొండ్ర సురేష్, బక్కారెడ్డి, మర్రి కుమార్, మర్రి కొమురయ్య, కత్తెర్ల లక్ష్మయ్య , రాజు, ఎడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ .జెండా ఎగరాలి

**-ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ బి ఆర్ ఎస్‌లో చేరిక.**

**-నగరం లో భారీ ర్యాలీ కదం తొక్కిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు.**



**-కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణపత్రిక)ప్రతినిధిపున్నంసారయ్య

తొర్రూరు మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా **బి ఆర్ ఎస్** పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో 16 వార్డులను గెలుచుకునే విధంగా పావులను కలుపుతోంది. తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ను బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించి మున్సిపల్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తల తోపాటు పార్టీ కోసం శ్రమించి పార్టీ కౌన్సిలర్ను మున్సిపల్ చైర్మన్గా ఎన్నుకునే విధంగా చూడాలని మచ్చ సురేష్ తో పాటు పార్టీ నాయకులను మాజీ మంత్రి దయాకర్ రావు కోరారు. వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన మచ్చ సురేష్ చేరిక కోసం పట్టణ కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున సభకు హాజరయ్యారు. రెండో వార్డ్ నుండి ఎనగందుల. సంతోష్ పాటు వందమంది కార్యకర్తలు **బి ఆర్ ఎస్** పార్టీలో చేరారు. మచ్చ సురేష్ గతంలో రెండు పర్యాయాలు చాంబర్ ఆఫ్ అధ్యక్షునిగా వ్యాపార వర్గాల, పట్టణ ప్రజల అందరితో పరిచయం ఉన్న వ్యక్తిగా అతనికి కి ఉన్న మంచి వ్యక్తిత్వం వలన భారత రాష్ట్ర సమితికి కలిసొచ్చే విధంగా మున్సిపల్ ఎన్నికలలో ఎలాగైనా ఇదివరకు ఉన్న నాయకులతోపాటు కొత్తగా వచ్చిన నాయకులతో సముష్టిగా సమన్వయంతో పనిచేసి భారత రాష్ట్ర సమితిని మున్సిపల్ చైర్మన్గా కౌన్సిలర్లుగా ఎన్నుకోవాలని తద్వారా తొరూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకులను కార్యకర్తలను కోరినారు. ఈ చేరికలతో భారత రాష్ట్ర సమితికి కొత్త ఊపు వచ్చినట్లు అయింది. **బి ఆర్ ఎస్** పార్టీ ఆఫీస్ నుండి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి. సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, **బి ఆర్ ఎస్** పార్టీ యువ నాయకులు చాకిలీల మణిరాజ్, మండల పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు పాలకుర్తి నియోజకవర్గం లోని మండలాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గతంలో తొర్రూర్ మున్సిపల్ పరిధిలో **బి ఆర్ ఎస్** జండా ఎలా ఎగిరిందో ఈసారి అలాగే ఎగరాలని అందరూ సమిష్టి కృషితో పనిచేసి భారత రాష్ట్ర సమితి 16 మంది కౌన్సిలర్ల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని దయాకర్ రావు కోరారు.




# అధికారులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జనవరి 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్లు విక్టర్ , మధుమోహన్ పాల్గొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

**ఓటరు ప్రతిజ్ఞ**

భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరభాషం

పరకాల/గీసుకొండ/జనవరి 23 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం రోజు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులచే హోమం కార్యక్రమం నిర్వహించి బాసర యొక్క కుంకుమాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ఉమామహేశ్వర శర్మ, గ్రామస్తులు ,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 23

కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవాల సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మక్త మందారం సర్పంచ్ నరసింహా గౌడ్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగాలను ఏర్పాటు చేయాలన్నారు.చదువులతో పాటు క్రీడల్లో రాణించేవారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులను సూచించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ నరసింహ,లక్ష్మీ భాష,శ్రీధర్ నాయక్,మాజీ సర్పంచులు సులోచన సాయిలు, హరిచంద్ నాయక్. లక్ష్మీ కృష్ణ నాయక్.మాజీ ఎంపిటిసి మంజుల. చంద్రమౌళి. వార్డు సభ్యులు సరిత నాగేష్. యాదయ్య. మాజీ ఉపసర్పంచ్ గణేష్. రాములు నాయక్. నాయకులు బొద్దు కృష్ణయ్య. ప్రభాకర్. దుర్గం జంగయ్య. కోటియా.రాములు. నరేష్. మర్ల చెన్నయ్య. రమేష్. జలీల్. రాజేందర్. నరేష్. సాయిలు. మల్లేష్. స్వామి. చందు. బాలకృష్ణ. నరేందర్. క్రీడాకారులు నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

**-సర్పంచ్ హోలియా దాసరి పసుల మల్లేష్**



జంగారెడ్డి పల్లి గ్రామ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తూ అభివృద్ధిలో ముందు ఉంటానని సర్పంచ్ హోలియా దాసరి పసుల మల్లేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదక్ పల్లి నుండి ఖానాపూర్ వరకు రోడ్డుకు విస్తరించుకున్న చెట్లను తొలగించి గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న జంగారెడ్డి పల్లి సర్పంచ్ మల్లేష్. ఈ సందర్భంగా పత్రికా పాత్రికేయులతో సర్పంచ్ పసుల మల్లేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం ఆయన అన్నారు. గత పది సంవత్సరాల నుండి రోడ్డుకు అడ్డంగా విస్తరించిన చెట్లను ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా ఉండడానికి మరియు టర్నింగ్ల వద్ద వాహనాలకు రాకపోకలకు యాక్సిడెంట్లు జరగకుండా చూడడం గ్రామ సర్పంచిగా నా బాధ్యత అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని జెసిబి సహాయంతో చెట్లను తొలగిస్తూ రోడ్డు కు విస్తరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి మంజుల వార్డు సభ్యులు శేఖర్ గౌడ్, శ్రీశైలం గౌడ్ యాదయ్య కేశవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఏద్దడి పరిష్కరణ దిశగా పాలకవర్గం

భిక్కనూరు, జనవరి 23, (తెలంగాణ పత్రిక)



కామారెడ్డి జిల్లాభిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుతీరిన నుండి గ్రామంలో ముఖ్యంగా త్రాగునీటికి శాశ్వత పరిష్కారం దిశగా వివిధ వార్డులలో సమస్యను పరిష్కరిస్తూ,గడి మైసమ్మ వద్ద ఉన్న పాత బోరు బావిలో ప్రెస్సింగ్ చేయడం జరిగింది,దాంతో ఆ ప్రాంత ప్రజలకు త్రాగునీటి సమస్యకు పరిష్కారం ఏర్పడింది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్,ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, భిక్కనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, మాధవరెడ్డి, నట్ట లింగం,కంతి నర్సింలు, రాధ నర్సింలు, పెద్దొల్ల అనిల్, నాలికే రాకేష్,మంద ఎల్లం, రాజు, గ్రామపంచాయతీ సెక్రెటరీ పాత లక్ష్మి, గ్రామ జిపిఓ అశోక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 23, తెలంగాణ పత్రిక



ఇందిరమ్మ కాలనీ గ్రామంలో ఎల్వీ ప్రసాద్ విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ గడ్డం రచన చోటు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు.ఈ కార్యక్రమంలో విజన్ టెక్నీషియన్స్ అక్షయ, సుకన్య, ఫీల్డ్ స్టాఫ్ నాగరాజు, ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వడ్డేపెల్లి రమ, మాందాటి శారద, గౌడ లక్ష్మి, రాగుల రోజా, కొండ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ కి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్



వేములవాడ,జనవరి,23, తెలంగాణ పత్రిక.

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు.వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు..జై హింద్ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించారని అన్నారు..

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన ఆటో డ్రైవర్

-ఆదర్శంగా నిలిచిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్

భీమారం తెలంగాణ పత్రిక జనవరి 23



కథలాపూర్ మండలం తక్కలపెల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ ను సంప్రదించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్ బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు ముందుకొచ్చి రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్ ను బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ మరియు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

## “ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి: సర్పంచ్ లావణ్య రమేష్



సదాశివనగర్, జనవరి23(తెలంగాణ పత్రిక):

ఇందిరమ్మ గృహ పథకంలో మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణాల కొరకు సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ సర్పంచ్ లావణ్యరమేష్ రావు ఆధ్వర్యంలో జిపి కార్యదర్శి ప్రకాష్ ముగ్గు వేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ గృహ పథకాల లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న గృహ నిర్మాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారాం,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## “క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలి -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

-పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

- టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

సంగారెడ్డి, జనవరి 23 :తెలంగాణ పత్రిక న్యూస్..,...

ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్?కు శంకుస్థాపన చేశారు.పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చున్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్?తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా





విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికిఉపాధ్యాయులు నిరంతరం చేయూత నివ్వాలని సూచించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి / రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్?ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్‌లి తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్?సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి మహా కుంభాభిషేక మహోత్సవం







-ఈ మహోత్సవనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న.. ఎమ్మెల్యే బిఎల?ర్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 23:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ప్రాంతంలో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, సోమవారం భక్తిశ్రద్ధల మధ్య వాసవి కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ దివహిత మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి రథయాత్రలో ఎమ్మెల్యే దంపతులు భక్తులతో కలిసి పాల్గొని భక్తిభావాన్ని చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వాసవి మాత కృపతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో శాంతి, సదభిప్రాయాలను కలిగిస్తాయని పేర్కొన్నారు. మహా కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత





-జమ్మికుంటలో రోడ్డు సురక్ష అభియాన్--2026.

-ప్రతీకాత్మకంగా హెల్మెట్ పంపిణీ

హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ సీపీ గౌస్ అలాం ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో రోడ్డు సురక్ష అభియాన్ -- రహదారి భద్రత అభియాన్ 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఏసీపీ మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రహదారి భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, వాహనదారుల నిర్లక్ష్యమే అనేక ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి వాటిని పూర్తిగా నివారించాలని తెలిపారు.అనంతరం హుజురాబాద్ ఏసీపీ మాధవి మాట్లాడుతూ, హెల్మెట్?లు, సీట్?బెల్ట్?లు జరిమానాల కోసం కాదని, ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి వాహనదారు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీకాత్మకంగా హెల్మెట్?ల పంపిణీ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సందేశం ఇచ్చారు.ఈ రోడ్డు సురక్ష అభియాన్ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, హుజురాబాద్ సిఐ పులి వెంకట్, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఎస?లు మరియు పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, యువకులు, వాహనదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన మరింత పెరిగి, రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీశ్రీశ్రీ పబ్బతి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 23

ఉరుకొండ మండలంలోని ఊరుకొండపేటలో శ్రీశ్రీశ్రీ పబ్బతి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సుంకిరెడ్డిని అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక హోమం, పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తుల త్రాగు నీటి సౌకర్యం కోసం నీటి శుద్ధి వాటర్ ప్లాంట్ ను త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారుకార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీ రాములు,దత్తాత్రేయ శర్మ,ప్రవీణ్ శర్మ, ఆలయ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు వెంకటమ్మ శ్రీనివాసులు ,మల్లేష్, దారా బంగారయ్యా, ఆంజనేయులు, చంద్రశేఖర్,శ్రీశైలం ఉన్నారు.

# జమ్మికుంటలో అంగరంగ వైభవంగా అక్షరాభ్యాసం





**-శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం.**

హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక)

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంటలో అంగరంగ వైభవంగా అక్షరాభ్యాసం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంటలో వసంత పంచమి సందర్భంగా వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సరస్వతి హోమము మరియు సామూహిక అక్షరాభ్యాసము జరిగింది. ఈ ఉత్సవంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి,డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కనవేన తిరుపతి దంపతులు,సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రబంధకారుని అధ్యక్షులు శీలం శ్రీనివాస్ కార్యదర్శి దాసరి రవీందర్ సభ్యులు మామిడి ఐలయ్య,బుర్ర శివయ్య,గర్రెపల్లి నిరుపారాణి, దొంతుల రాజకుమార్, కేతిపల్లి మాధవ రెడ్డి,రావికంటి నీలకం, పాఠశాల ప్రధానాశాలు గుడికందుల సుదర్శన్, శ్రీమన్నారాయణ,ప ఎక్కటి రఘోత్తం రెడ్డి పాల్గొన్నారు. అక్షరాభ్యాసంలో 80 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో350 మంది పాల్గొన్నారు. నేతాజీ జన్మదిన వేడుకలు కూడా జరిగినవి, చిన్నారుల వేషధారణలు ఎంతో ఆకర్షించాయి. కార్యక్రమంలో వాసవి క్లబ్ వారు విద్యార్థులకు బుక్స్ అందించారు.

## విద్యార్థులతో వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**-జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

కామారెడ్డి, జనవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు , స్టోర్ రూమ్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ భోజన వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ గిరిజన సంక్షేమ శాఖ అధికారి సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా ఆన్లైన్ యాప్ ఎత్తివేసి రైతులకు సరిపడా యూరియా అందించాలి



**-సిపియం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్.**

మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి23:(తెలంగాణ పత్రిక):-

రైతుల పంటలకు సరిపడా యూరియా అందించాలని మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ కోరారు. రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా 4 బస్తాలు యూరియా బుకింగ్ చేసుకోగా వారికి కేవలం ఒకటే బస్తా ఇవ్వడం సరికాదన్నారు. ఇదేమిటని అడిగితే ఇతర పంటల పేరుతో బుక్ చేశారు కావున ఎకరాకు కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ మీటింగ్ లో చెప్పారని సమాధానం చెబుతున్నారన్నారు. అదేవిధంగా ఒక యూరియా బస్తాకు 266 రూ.లకు గాను 300 రూ.లతో పాటు అదనంగా హమాలీ ఖర్చుల భారం రైతుల మీద మోపడం సరికాదు. ఈ విషయం గురించి మండల వ్యవసాయ అధికారులకు ఫోన్ చేస్తే స్పందించడం లేదన్నారు. రైతులు కావున జిల్లా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు. వారి వెంట సిపిఎం నాయకులు తంగేళ్ల నాగమణి, పిండి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, చింతచర్ల శ్రీను, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసుల దాడులు

**-100 గంజాయి చాక్లెట్లు, 58 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం**

పటాన్చెరు నియోజకవర్గ జనవరి 23 తెలంగాణ పత్రిక



ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్సైజ్ ఎన్?ఫోర్స్?మెంట్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో 100 గంజాయి చాక్లెట్లు, 58 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ తెలిపారు. ఇస్నాపూర్ ఆర్కే కిరాణా జనరల్ స్టోర్స్ సమీపంలో ఒక వ్యక్తి బైక్?పై గంజాయి చాక్లెట్లు, ఎండు గంజాయి విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందడంతో ఎన్?ఫోర్స్?మెంట్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంజాయి చాక్లెట్లు, ఎండు గంజాయితో పాటు ఒక బైక్, మొబైల్ ఫోన్?ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీహార్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్?ను అదుపులోకి తీసుకొని పటాన్?చెరు ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు గురువారం నిందితుడిని రిమాండ్?కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## స్వాతంత్రం కోసం ప్రత్యేక ఆర్మీని ఏర్పాటు చేసిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్

**-శాత్రాజ్ రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా బోస్ జయంతి వేడుకలు**
**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**



వేములవాడ, జనవరి,23, తెలంగాణ పత్రిక.

భారతదేశ స్వాతంత్రం కోసం ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెర నుండి భారత్ కు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో విదేశాల్లో ఉన్న భారతీయులతో కలిసి ఆజాద్ హింద్ ఫౌజ్ ను పునఃసంఘటితం చేసి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్మీ ని ఏర్పాటు చేసి స్వాతంత్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి బోస్ అని ఆయన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సుభాష్ యూత్ అధ్యక్షులు వికుర్తి సాయి ,మాజీ పాక్స్ చేర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి ,నల్లా సతీష్ రెడ్డి ,గుడిసె అనిల్ అయుత వెంకటేష్ , కిషన్ రెడ్డి,మధు,బండ మహేందర్ వీరేందర్ భూపేందర్,రెడ్డి, దాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలి

**-సర్పంచ్ బర్ల మధుకర్**



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 23.

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఖైసార్ పాషా ఆధ్వర్యంలో మెగా తల్లిదండ్రుల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా సర్పంచ్ బర్ల మధుకర్ మాట్లాడుతూ..... జూనియర్ కళాశాలలో అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నాయన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతి మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేసి అన్ని రకాల మౌలిక వసతులను కల్పించారన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలన్నారు. కళాశాలకు ప్రతిరోజు వచ్చి విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తారని గుర్తు చేశారు. తల్లిదండ్రుల కోరికలను వారు కన్న కలలు విద్యార్థులు నెరవేర్చాలని సమావేశంలో విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల సెల్ఫ్ సెంటర్ గా విద్యార్థులకు మంచి అవకాశం పోచారం శ్రీనివాస్ రెడ్డి కల్పించారని గుర్తు చేశారు.కష్టపడి చదవడం కాదు ఇష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాష అధ్యాపకులు దత్తాత్రి ప్రభాకర్ అనిల్ ప్రమోద్ రాము సమీర్ శ్రీలత రిజ్వాన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చామన్ పెల్లి లో వారసంత ప్రారంభం

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజనవరి 23 తెలంగాణ పత్రిక



శుక్రవారం రోజున వసంతపంచమి శుభదినం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారసంత ప్రారంభించటం జరిగింది ఇక నుండి ప్రతి శుక్రవారం ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ గారు కోరారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు

## నల్లగంతుల మల్లమ్మ, రాములమ్మ పార్థివ దేహాలకు నివాళులు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 23:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ టౌన్ బంగారుగడ్డ 31వార్డు కు చెందిన బిఆర?స్ పార్టీ నాయకులు నల్లగంతుల నాగభూషణం తల్లి అయిన నల్లగంతుల మల్లమ్మ నిన్న సాయంత్రం వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు. అదేవిధంగా 27వ వార్డు శాంతినగర్ కు చెందిన వాలుగొండ రాములమ్మ నిన్న సాయంత్రం వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బిఆర?స్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ బంగారుగడ్డ శాంతినగర్ కు చేరుకొని మల్లమ్మ , రాములమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యం కల్పించారు. వారి వెంట సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, మగ్దూం పాషా, వింజం శ్రీధర్, మాజిద్, చాంద్ పాషా, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, రేబెల్లి లోహిత్, రేబెల్లి శ్రీజ, దోనేటి సైదులు, కోల రామస్వామి, పునాటి లక్ష్మీనారాయణ, కోల నాగరాజు, నూనె రవి, పోగుల నవీన్, నరేందర్, సతీష్, శివ, ఉపేందర్ చాంద్ పాషా, జమీర్, చోటు, నాగభూషణం వాల్గొండ రాములమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

-శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ.



హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక)

మాఘ శుద్ధ పంచమి రోజున చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మించింది. అందుకే ఈ రోజు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతీ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించి జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాలయంలోని సరస్వతీ మాత పూజ నిర్వహించి అనంతరం ఐదవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ , పెన్నులు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు, ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్, ఐపీసి గంప సురేందర్, గో సేవా కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠం, జిల్లా కోఆర్డినేటర్ పర్మినెంట్ ప్రాజెక్టు వ్యాంసాని రమేష్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట,జనవరి 23, తెలంగాణ పత్రిక.



అన్నపురెడ్డిపల్లి మండలంలో సుమారు ఒక కోటి రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. ముఖ్యంగా విద్య, గ్రామీణ మౌలిక సదుపాయాలు, రైతు సంక్షేమం దిశగా చేపట్టిన కార్యక్రమాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయి. ఈ కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి: మండల విద్యాశాఖ కార్యాలయం ఎం ఈ ఓ ప్రారంభోత్సవం -- రూ. 31 లక్షలు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ శంకుస్థాపన -- రూ. 15 లక్షలు, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం -- రూ. 11.5 లక్షలు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో కాంపౌండ్ వాల్ శంకుస్థాపన -- రూ. 30 లక్షలు, రైతు వేదికలో వ్యవసాయ పనిముట్ల పంపిణీ -- రూ. 8.2 లక్షలు, రైతు వేదికలో సీఎంఆర?ఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ -- రూ. 4.30 లక్షలు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు, రైతులు, పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల నరేష్ బాబు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మైనార్టీ నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ దినోత్సవం అండ్ వసంత పంచమి ఘనంగా నిర్వహణ

సంగారెడ్డి తెలంగాణ పత్రిక న్యూస్.





జాతీయ ఓటర్ దినోత్సవం అండ్ వసంత పంచమి ఘనంగా నిర్వహణ. ఎం. పి. పిఎస్. రైకోడ్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఓటరు హక్కు విలువను ప్రజలకు తెలియజేయడం యువతలతో ఓడు ప్రధానమంత్రి అవగాహన కల్పించడం లక్ష్యంగా ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ దినోత్సవం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ మాట్లాడుతూ, అర్హులైన ప్రదీప్ పౌరుడు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకోవాలని ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇలాంటి అప్పుడు ప్రజల్లో చైతన్యం వచ్చే వరకు ఎవరు కూడా చెప్పే అవసరం లేదని ఆయన తెలుగు చేశారు. ప్రజలు అంటే ఎవరు కాదు మనమే అందరిలో ఉన్న సవలంబన మనకున్నటువంటి జాబితా ఓటర్ ఐడి కార్డు అన్ని నమోదు చేసుకొని ఓటర్లలో భాగంగా నమోదు చేసుకోవాలని ప్రజలను ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతినిధిగా చేయడం జ జరిగినది. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియడం అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి ప్రజల్లో ఎన్నికలపై నమ్మకం పెంపొందించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా ఈరోజు వసంత పంచమి పర్వదినం కూడా కావడంతో పూజించారు. వసంత రుతువు ఆరంభాన్ని సూచించే ఈ పర్వదినం విద్యార్థుల్లో నూతన ఉత్సవాన్ని నింపుతుంది. జాతీయ ఓటర్ దినోత్సవం మరియు వసంత పంచమి ఒకే రోజున రావడం విశేషమని, జ్ఞానం మరియు బాధ్యతాయుత పరస్పరత్వం కలసి సమాజాభివృద్ధికి దూదపడతాయని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవులు సల్మా తులసి, శ్రావణి, శోభ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఏది ఏమైనా రాయకోడు పాఠశాలలో జరుగుతున్నటువంటి సందేశాలకు వినుత ప్రయత్నాలకు ప్రజలు జై కొట్టడం కాకుండా. చేస్తున్నటువంటి పనులు టీచర్లు మంచి పనులు చేస్తున్నారని అభినందనీయం తెలిపారు.. ఇలాంటి అప్పుడు ఉపాధ్యాయులు అందరూ కలిసి గ్రామ ప్రజలకు హృదయపూర్వక నమస్కారాలు చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు





-సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-దివ్యాంగులకు ఉపకరణాలు

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-రైతులు, దివ్యాంగులకు పరికరాల పంపిణీ


వేములవాడ, జనవరి, 23, తెలంగాణ పత్రిక.



రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. రూ. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, సన్న వడ్లకు బోనస్, అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటల కొనుగోలు చేస్తున్నదని వెల్లడించారు. వ్యవసాయ ఆధునీకరణ కోసం సబ్సిడీ పై వివిధ యంత్రాలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఆయా పరికరాలు, సబ్సిడీపై విస్తృత ప్రచారం చేయాలని, ఆయా యంత్రాల కోసం జిల్లాలోని అర్హులైన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్, ల్యాప్ టాప్ లు, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేస్తున్నదని వివరించారు. దివ్యాంగులకు హక్కుగా అన్ని పథకాలు అందించాలని సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు యంత్రాలు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై యంత్రాలు పంపిణీ చేస్తున్నదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆధునీకరణకు పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకొని, సాగును ఇంకా లాభసాటిగా చేయవచ్చని పేర్కొన్నారు. చాలా ఏండ్ల పాటు ఒకటే పంట సాగు చేస్తే నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ప్రకృతి విపత్తు ఏమీ వచ్చినా ఎక్కువగా నష్టపోయేది రైతులేనని స్పష్టం చేశారు. అన్ని కాలాలకు అనుకూలంగా ఉండే.. దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటారని తెలిపారు. దివ్యాంగురాలు ఐరా సింఘాల్ యూపీఎస్సీ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పంపిణీ చేసిన, సబ్సిడీ పరికరాలు..బ్యాటరీ ఫుట్ మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, పవర్ నాప్ సాక్ స్ప్రేయర్స్, రోటివేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హారో, కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, రోటోపడ్లర్స్, బండ్ ఫార్మర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, పవర్ టెల్లర్, స్ట్రా బ్యాలర్ కలిపి 2368 పరికరాలకు మొత్తం రూ. కోటి 84 లక్షల సబ్సిడీ వచ్చిందని అధికారులు వెల్లడించారు. వీటిలో 75 మంది రైతులకు వివిధ పరికరాలు పంపిణీ చేశామని, దివ్యాంగులకు స్కూటీ రెట్రోఫిటెడ్ 20, ల్యాప్ టాప్ లు 3,ట్యాబ్ 1, స్మార్ట్ ఫోన్ 1 పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## ఐదో శక్తి పీఠమైన శ్రీ జోగుళాంబ అమ్మవారి నిజరూప దర్శనం చేసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)23/01/26

వసంత పంచమి సందర్భంగా శ్రీ జోగుళాంబ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న.... సహస్ర కలశాభిషేకం చండీ హోమం.అభిషేకం కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యే విజయుడు గారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర?స్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ‘స్వాతంత్ర్యం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు.. పోరాడి సాధించుకోనే హక్కు’

– బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట జనవరి 23 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ మాటలను గుర్తు చేస్తూ “ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వేచ్ఛనిస్తాను..” భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో మంత్రంలా వినిపించిన సమర నినాదం ఇది.. ‘ఛలో ఢిల్లీ ‘, ‘జైహింద్ ‘ అంటూ ఆ మహా నాయకుడు ఇచ్చిన నినాదాలు ఈనాటికీ సజీవంగా ఉన్నాయి. భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడాయన.. జననమే తప్ప మరణం లేని మహా నేత.. భారత దేశ ప్రజల హృదయాల్లో ‘నేతాజీ’గా చిరస్థాయిగా నిలచిన అమరుడు.. అతి కొద్ది సంవత్సరాల ప్రజా జీవితంలో ఎన్నటికీ మరచిపోలేనంతటి అభిమానాన్ని చూరగొన్న మహోన్నత నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతిని ‘పరాక్రమ్ దివస్’ గా ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. నేడు ఆ మహనీయుని జయంతి వారికి నమస్సులు అర్పిస్తూ. జైహింద్ ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, సీనియర్



నాయకులు నూనె రంజిత్ పోనుగోటి రవీంద్ర చారి, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్,చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్, ఏబీవీపీ జిల్లా నాయకులు శ్రావణ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బేటి బచావో--బేటి పడావో ఎంపార్మెంట్ కిట్ల పంపిణీ





సంగారెడ్డిజనవరి 23 తెలంగాణ పత్రిక న్యూస్.

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో కార్యక్రమంలో భాగంగా స్వధార్ హోమ్ / శక్తి సదన్?లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, యువతులకు 20 వస్తువులతో కూడిన ఎంపార్మెంట్ కిట్లను జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు మరియు మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు, వ్యాపారం తదితర అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ హక్కులను తెలుసుకొని, స్వావలంబన సాధించాలన్నారు. అలాగే స్వధార్ హోమ్ / శక్తి సదన్?లలో ఆశ్రయం పొందుతున్న మహిళల కు, యువతులకు ఈ ఎంపార్మెంట్ కిట్లు ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు యువతులు స్వతంత్రంగా జీవించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, సమాజంలో గౌరవప్రదమైన స్థానం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, డీసీపీఓ రత్నం, సఖి సి ఏ కల్పన, శక్తి సదన్ ఇన్?చార్జి సుజాత, అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎంహెచ్వో

నర్సంపేట /దుగ్గొండి/జనవరి 23 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డి ఎంహెచ్వో ప్రకాష్ రాజ్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ విధానాల గురించిన సమాచారంను అడిగి తెలుసుకున్నారు.టీకాల ఆవశ్యకతను తెలియ చేశారు. టీకాలు 100 శాతం అయ్యేదాకా చూడాలని సూచన చేశారు. ప్రసూతి మాతాశిశు సంరక్షణ గురించిన సమాచారం సంబంధిత రికార్డులు రిజిష్టరులు చూడటం జరిగినది. గర్భిణి ల నమోదు సకాలంలో జరగాలని, కాన్పులు ప్రభుత్వ దవాఖాన లోనే కావాలని చెప్పరు.ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ సరిగా జరగాలని తెలుపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ రాజ్, డాక్టర్ రాకేష్, హెచ్ ఈ ఓ సాంబయ్య,హెచ్ వి సంధ్యారాణి,నర్సింగ్ ఆఫీసర్ కె సబిత . ఎల్ టి స్వప్న..జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బాబా నగర్ నుండి హనుమాన్ నగర్ వరకు భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 23 తెలంగాణ పత్రిక



బాబానగర్ నుండి హనుమాన్ నగర్లో 25 లక్షల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది కార్పొరేటర్ మాట్లాడుతూ కొత్తగా వేస్తున్న డ్రైనేజ్ లైన్ లోకి మాత్రమే డ్రైనేజ్ లైన్ లు కలపాలని వర్షపునీటి లైన్ లోకి డ్రైనేజ్ లైన్ లు తొలగించాలని అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ శివ బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ సుజాత చంద్ర శేఖర్ శ్రీనివాస్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఓటర్ల దినోత్సవం--2026





సంగారెడ్డి తెలంగాణ పత్రిక న్యూస్.

జాతీయ ఓటర్లసందర్భంగాచైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటులి అప్రమత్తత’ ’పరిశీలనలి నిజాయితీగల ఓటరు అనే నినాదంతో శుక్రవారం , సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే జనవరి 25న సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు, యువత, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)23/01/26



గద్వాల ఆలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మ వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు ఈ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డిసిసి కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎండి మహబూబ్, తదితరులు పాల్గొన్నారు


## జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికలకు సర్వం సిద్ధం

-జిల్లా వ్యాప్తంగా 475 పోలింగ్ కేంద్రాలు సిద్ధం!...

-ఆర్వోలు ఏఆర్వోల నియామాకం!

-కలెక్టర్ బి. చంద్ర శేఖర్

నల్గొండ చండూర్ జనవరి 23 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల నిజమైన మోగింది. జిల్లా సంబంధిత అధికారులు జిల్లా ప్రథమ పౌరుడు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 475 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. సంబంధిత అధికారులు ఆరోఓ లు మరియు ఏఆర్వోలు పోలీసు బందోబస్తు ఏర్పాటు, ఓటర్లకు అవసరమైన మరియు దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

## వైభవంగా సాగిన సామూహిక అక్షరాభ్యాసం

-శ్రీ సరస్వతి శిశు మందిర్ వీణవంక.



వీణవంక ప్రతినిధి, జనవరి 23 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సరస్వతి మాత పుట్టినరోజు, వసంత పంచమి పర్వదిన సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా జరిపారు. వసంత పంచమి ( శ్రీ పంచమి) సందర్భంగా సరస్వతీ మాత హోమము, పూజా, సామూహిక అక్షరాభ్యాసము కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈఉత్సవంలోఅక్షరాభ్యాసంలో 18మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. సుమారుగా ఈ కార్యక్రమంలో 60 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వారు పిల్లలకు నోట్స్, పెన్నులు పంపిణీ చేశారు.

## దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం

-నేతాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజాంగి నందయ్య, తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి.




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 23

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి జిల్లా కేంద్రంలోని నేతాజీ ఓకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడన్నారు. ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న ఆయన,నేతాజీ కలలు ఇంకా నెరవేరలేదని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. నేటి యువత కలిసి ఆయన ఆశయాలను సాధించాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.తద్వారా ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ గ్రూప్ అధినేత కొండా లక్ష్మణ్,హరి అశోక్, మాన మహేష్,సింగం గంగాధర్, సింగం భాస్కర్, కళాశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

**-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి**



వీణవంక ప్రతినిధి,జనవరి 23 ( తెలంగాణ పత్రిక).

ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక యందు శుక్రవారం తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశంనిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజి రెడ్డి అధ్యక్షత వహించారు. తల్లిదండ్రుల ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 25 నుంచి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఈ ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసేది ఏమంటే విద్యార్థులు సెల్ ఫోన్స్ ను వాడకుండా టీవీ లను చూడకుండా వారు చదివే విధంగా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు ల్యాబ్ మెటీరియల్ కొరకు 50 వేల రూపాయలు డిజిటల్ విద్యా బోధన కొరకు రెండు ఐ ఎఫ్ బి ప్యానల్స్, రెండు ఐడిపి పానెల్సు మంజూరు చేయడం జరిగింది. కావున వచ్చే విద్యా సంవత్సరం ఈ కళాశాలలో ఎక్కువమంది అడ్మిషన్ పొందే విధంగా డిజిటల్ విద్యాబోధన జరుగుతుంది. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందన్నారు. ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయిలో చేరినటువంటి ముషరాఫ్ యొక్క తండ్రి మహమ్మద్ ఖాదర్ ని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

అమనగల్లు జనవరి 23 తెలంగాణ పత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సుభాష్?నగర్?లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం హోమం కార్యక్రమాలు అంగ రంగ వైభవంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 77 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయించుకోగా, సుమారు 250 మంది తల్లిదండ్రులు, పోషకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రబంధకారిణి సభ్యురాలు నిర్మల అక్షరాభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు సేవకుల రాజు, విద్వత్ సమితి సభ్యులు సూరం తిరుపతి రెడ్డి దామోదర్ రెడ్డి ,ప్రబంధ కారిణి సభ్యులు శ్రీ కూన కిశోర్ ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 23 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల పరిధి చేరిలా అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి శుక్రవారం అంగన్వాడి టీచర్స్ దేవలత లక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచి బంజే లావణ్య హాజరై కుకుమార్చన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారుల తల్లులు హాజరై సరస్వతి దేవికి పసుపు కుంకుమ సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఎన?ం ఆయాలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**-సర్పంచ్ నారబోయిన సతీష్**

**-ఇందిరమ్మ రాజ్యంలోనే సొంత ఇంటి కల నెరవేరుతుంది.**

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 23:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లోని సల్కనూర్ గ్రామంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ నారబోయిన సతీష్ శుక్రవారం రోజు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకి పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పల్లెలు పట్టణలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాచమల్ల చిన్న సైదులు, పంచాయతీ కార్యదర్శి దివ్య, పాలకవర్గం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు









భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 23

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు 26.01.2026 న నిర్వహించే 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు శు క్రవారమున కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డి?జి?ఎం(పర్సనల్) బి.శివకేశవ రావు డి?వై.పి?ఎంలు కే.శివ కుమార్, కే.సునిల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్జాన్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ , స్కౌంట్స్ ఒ గైడ్స్ వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం, దేశ ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్

**- చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం**

కరీంనగర్ టౌన్,జనవరి23(తెలంగాణ పత్రిక)



స్వాతంత్ర సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు నగరంలోని సుభాష్ నగర్ లో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో పాటు పలువురు నేతలతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, అఖిలభారత కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షులుగా వ్యవహరించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్రం సిద్ధిస్తుంది అని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి ఆంగ్లేయులు అనేకసార్లు జైల్లో నిర్బంధానికి గురిచేసి ఇబ్బందులు పెట్టినా నమ్మిన సిద్ధాంతం కోసం ఈ దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి నేడు వారి ఆశయాలను వారి సిద్ధాంతాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ వారి ఆశ సాధన కోసం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పక్షాన ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ,సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, బానోతు శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, గంట కళ్యాణి శ్రీనివాస్, కుర్ర పోచయ్య, అమీర్, చర్ల పద్మ, మహమ్మద్ అజీమ్, మూల రవీందర్ రెడ్డి, దండి రవీందర్, వంగల విద్యాసాగర్, ముస్తాన్, తంగేళ్ల కిరణ్, ఈశ్వరి, వసీం, శిల్ప, మాదాసు శ్రీనివాస్, సత్తినేని శ్రీకాంత్, తోట అంజయ్య, సిరికొండ శివప్రసాద్, యనమల మంజుల, షబానా మహమ్మద్ హనీష్, బత్తుల రాజు కుమార్, ఇమ్రాన్, రోళ్ళ సతీష్, ముల్కల కవితయోన, ఫజల్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నల్లగండ్లలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**-నేతాజీ ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకం**

**-నేతాజీ మార్గంలో నడవాలి పల్లపు సురేందర్**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 23, ( తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల లో భారత స్వాతంత్ర్య సమరంలో అజరామరమైన ముద్ర వేసిన మహానేత, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నల్లగండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పల్లపు సురేందర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, త్యాగం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన నేతాజీ స్మరణార్థం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లపు సురేందర్?,తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నేతాజీ జీవిత చరిత్ర, ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్ర, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటాన్ని స్మరిస్తూ పలువురు ప్రసంగించారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్, మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అంటేనే అచంచల దేశభక్తి, అపార ధైర్యం, దృఢమైన నాయకత్వం. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలకైనా వెనుకాడని మహానేత ఆయన. నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే ఆయన నినాదం నేటికీ యువతలో స్ఫూర్తిని నింపుతోంది. దేశం కోసం త్యాగం చేయడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న నేతాజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితాల్లో అమలు చేయాలి. అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది అని అన్నారు. నేటి తరానికి నేతాజీ స్ఫూర్తి ఎంతగానో అవసరమని, స్వార్థ రాజకీయాలకు అతీతంగా దేశాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు దేశ సేవ భావనను పెంపొందించుకోవాలని, నేతాజీ చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో నేతాజీ స్థానం అపూర్వమని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి పరిస్థితుల్లో మరింత ప్రాసంగికమవుతున్నాయని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ వేడుకల్లో రాజు నాయక్, ఎం. రాజు, గద్దం శ్రీకాంత్, ఈ. రాజు, సత్యం, వేణు, కొండల్, శ్రీకాంత్, వెంకటేష్, రాకేష్, శ్రీరామ్, రమణా, మల్లికార్జున్?తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు, గ్రామ పెద్దలు కూడా హాజరై కార్యక్రమానికి ఘనత చేకూర్చారు. కార్యక్రమం ముగింపులో నేతాజీ ఆశయాలను స్మరిస్తూ దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం జాతీయ గీతంతో ఈ జయంతి వేడుకలు ముగిశాయి..

## కేరళ హైస్కూల్ లో ఆటల పోటీలను ప్రారంభించిన ఎస్సై ఆవుల తిరుపతి

వీణవంక ప్రతినిధి, జనవరి 23 ( తెలంగాణ పత్రిక).






వీణవంక మండల కేంద్రంలోని కేరళ మోడల్ హైస్కూల్లో శుక్రవారం ఎన్యువల్ స్పోర్ట్స్ మీట్ (జనవరి 2026) ఆటల పోటీలను ఎస్సై ఆవుల తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరై, జెండా ఎగరవేసి ఆటల పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటుగా, ఆటలలో చురుకుగా పాల్గొనాలని, ప్రతి ఆటలో గెలుపు ఓటమి సహజమని, స్నేహపూరిత వాతావరణంలో ఆటలు ఆడాలని, మానసిక ఆరోగ్యంతో పాటుగా, దేహదారుర్యం కలిగి ఉండాలని, అప్పుడే మనం సంపూర్ణ ఆరోగ్యవంతులవుతామని, ప్రతివిద్యార్థి మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు, గంజాయి వంటి పదార్థాలకు దూరంగా ఉండి, ఈ భవిష్యత్తును కాపాడుకోవాలని, చదువు మీద శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థి చిన్నప్పటినుండే దేశ భావనను కలిగి ఉండి, శాంతియుత వాతావరణం లో ప్రజల రక్షణకు మీ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని, క్రమశిక్షణతో మెలుగుతూ మీ బంగారు భవిష్యత్తులను కాపాడుకొని, ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి జనవరి 23 తెలంగాణ పత్రిక న్యూస్...

జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు--జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని శుక్రవారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని 11 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 541 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలను ఇప్పటికే టీ--పోల్?లో నమోదు చేయడం జరిగిందని, వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి పరిష్కరించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ వారికి శిక్షణ





కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు అయ్యేలా నిఘా ఉంచేందుకు ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నయమిస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారుల నియామకానికి అవసరమైన సిబ్బందిని ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్?కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్?లకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్?కు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని మాట్లాడుతూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్?లో జిల్లా నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి బుడగ జంగాల ఆవేదన



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 23, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాలుగా నివాసముంటున్న బుడగ జంగాలకు అన్యాయం చేయొద్దు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి అనేక సేవలు అందిస్తున్నామని మాకు ఆధార్ కార్డు రేషన్ కార్డు కూడా ఓటు హక్కు కూడా పో తిరెడ్డిపల్లిలోనే ఉందని బుడగజంగాలు తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న మా గుడిసెలను ఖాళీ చేయించి అడవిలోకి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ,గ్రామ సభ్యులు కలిసి అటవీ లో ఉన్న ఒక ప్రాంతాన్ని చూపెట్టినారు.మేము అక్కడ గుడిసెలు వేసుకుంటే శుక్రవారం ఉదయం సమయంలో కొందరు వ్యక్తులు వచ్చి గుడిసెలను తొలగించడం పట్ల కన్నీరు మున్నీరు అయినారు. మేము క్రింది స్థాయి జాతికి చెందిన వారమని ఇష్టారితిన మాట్లాడుతన్నారు అని తెలిపారు. మేము వీధిన పడ్డామని రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మండల తహసీల్దార్ ను కోరారు. ప్రస్తుతం నివసిస్తున్న స్థలము నుండి గెంటివేస్తూ డంపు యాడు సమీపంలో గల భూమిని ఇందులోనే ఉండమని బెదిరించారని పత్రికా ముఖంగా తెలిపారు. మా గ్రామానికి పనిచేసే మీరు మమ్మల్ని ఎదిరిస్తున్నారా మేము చెప్పిన వద్దనే ఉండాలి అంటూ కొందరు గ్రామస్తులు వేధిస్తున్నారని తెలిపారు. దీనిపై పాత్రికేయులు తహసీల్దార్ సుజాతను వివరణ కోరగా జిపిఓ ను సంఘటన స్థలానికి పంపి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు.

## జగదిరిగుట్టలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 23:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగదిరిగుట్టలోని శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన 55వ కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆయన ధర్మపత్ని ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు బుచ్చి రెడ్డి, వేణు గౌడ్, రవీందర్, రాజు, సునీత, శ్రీనివాస్ చారి, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, కృష్ణ గౌడ్, పిల్లి ఆంజనేయులు, మాధవి రెడ్డి, సంజీవ్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, చంద్రకళ, అనిత రెడ్డి, రజిత, గఫ్ఫార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హాజరైనా వేదికపైకి పిలవలేదు
# మంత్రి ప్రసంగం ముగియగానే హాల్ విడిచిన DCC వర్కింగ్ ప్రెసిడెంట్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 23 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్, ఇంద్రేశం పురపాలక సంఘాల ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావుకు అవమానం చోటుచేసుకున్నట్లు పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ముత్తంగిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఐదు మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన ఈ సన్నాహక సమావేశానికి మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి, అలాగే నియోజకవర్గం, మండల, మున్సిపాలిటీలకు చెందిన పలువురు నాయకులు వేదికపై ఆసీనులయ్యారు. సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు హాజరయ్యారు. పార్టీ కార్యక్రమాలను ఎప్పుడూ మిస్ కాకుండా నిర్వహిస్తూ, ఈ సమావేశానికి కూడా సమయానికి వచ్చినప్పటికీ, ఆయనను వేదికపైకి పిలవకపోవడం గమనార్హంగా మారింది. ఇతర ముఖ్య నేతలను వేదికపైకి పిలిచి మాట్లాడించినా, శ్యామ్ రావును మాత్రం పూర్తిగా పక్కన పెట్టినట్లు కనిపించిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మంత్రి



వివేక్ వెంకటస్వామి ప్రసంగం ముగియగానే, తీవ్ర అసంతృప్తితో పర్స శ్యామ్ రావు సమావేశ హాల్?ను విడిచిపోయినట్లు సమాచారం. ఈ పరిణామం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత చర్చకు దారితీసింది. ఇటీవల వరకు మాజీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెంట శ్యామ్ రావు ఉన్న కారణంగానే ఆయనను వేదికపైకి పిలవలేదా? లేక పార్టీ కార్యక్రమానికి పిలిచి కావాలనే అవమానించారా? అన్న అనుమానాలు పార్టీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్తిని బయటపెడుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మొక్కల పెంపకం పనులను ప్రారంభించిన. సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు

కోదాడ : జనవరి 23(తెలంగాణ పత్రిక)

నర్సరీలో మొక్కల పెంపకానికి శ్రీకారం శుక్రవారం కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నర్సరీ వనంలో హరితహారం లో భాగంగా మొక్కల పెంపకం బ్యాగ్ ఫిల్లింగ్ పనులను సర్పంచి రావుల భవాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల భవాని మాట్లాడుతూ. ప్రభుత్వం చేపట్టే ప్రజలకు గ్రామాలకు ఉపయోగపడే ఏ పనినైనా పూర్తిస్థాయిలో నిర్వహించి పూర్తి చేస్తామని. హరితహారం లో బాగంగా నర్సరీ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అలాగే ప్రతి ఒక్కరు తమ పరిసరాలలో పండ్ల మొక్కలను పెంచుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని సంరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాన్ సాయిబి మస్తాన్, పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, ఫీల్డ్ అసిస్టెంట్,



ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ పెద్దలు, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బైరాపూర్ సైదులు దర్గా “గంధోత్సవం”
### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 23.



వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో సైదులు దర్గా ఉర్సు జాతర సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు, సైదులు దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు, దర్గా కమిటీ సభ్యులు,గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు,గతంలో సైదులు దర్గా ఆవరణలో రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టిన సంగతి గ్రామస్తులు గుర్తు చేశారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ం

## వసంత పంచమి రోజు పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం

మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 23:(తెలంగాణ పత్రిక):-



దామచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలంలో చిరుమర్తి అంగన్వాడి సెంటర్ లో సిడిపిఓ ఆదేశానుసారము వసంత పంచమి సందర్భముగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె.నాగమణి, సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారి, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు, నేర్పిస్తారని ఎల్కేజీ, యూకేజీ, పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి 1,116రూపాయలు విరాళంగా అంగన్వాడి సెంటర్ కు ఇచ్చారు. నక్క లావణ్య పిల్లలకు పలకలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, సర్పంచ్ కూరెళ్ళ నాగమణి, ఉప సర్పంచ్ నాతాల కరుణాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సత్యనారాయణ, శివాని ,శ్రీకాంత్, లావణ్య, ఎస్.కె శైరానా బేగం, కొండ ఎల్లమ్మ, నామ జానకమ్మ , అంగన్వాడి టీచర్స్ జ్యోతి , రుద్రమ్మ, వెంకటమ్మ, ఆయాలు ప్రేమలత, నిర్మల, ఆశలు కోటమ్మ, సరిత, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపై నిలిచిన మట్టిని శుభ్రం చేయించిన సర్పంచ్ పగడాల

తెలంగాణ పత్రికదమ్మపేట(జనవరి 23)



దమ్మపేట మండల కేంద్రంలో డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా నెలల పాటు రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో ఊడిపించి నీళ్ళతో శుభ్రం చేసినప్పటికీ రోడ్డుపై ఉన్న మట్టి కిలోమీటర్ల పొడవు ఉండటంతో వాహనాలు ఓవర్టేక్ చేస్తున్నప్పుడు పెద్ద ఎత్తున దుమ్ము, ధూళితో షాప్ యజమానులు పడుతున్న ఇబ్బందిని పంచాయతీ పాలకవర్గంకు తెలియజేయగా శుక్రవారం రోజున రోడ్డు పై మట్టిని ఊడ్చే ప్రత్యేక ట్రాక్టర్ తో శుభ్రం చేయించారు. ఎన్నో నెలలుగా ఉన్న సమస్య తీరడంతో షాప్ యజమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వార్డు సభ్యులు లక్ష్మణ్ గ్రామస్తులు చిన్నశెట్టి యుగంధర్, దారా మాధవరావు, దాసరోజు రామారావు, పంచాయతీ సిబ్బంది విజయ్, సాయి, గణేష్ తదితరులు ఉన్నారు.ం

### కేటీఆర్‌పై కక్షసాధింపు చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 23, తెలంగాణ పత్రిక



బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో నోటీసులు, కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రశ్నించే గొంతును అణచివేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ రాజకీయ డ్రామా నడుస్తోందని, ఇది ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్?ను ఏమీ చేయలేరని, ఆయన ప్రజల విశ్వాసం పొందిన నాయకుడని స్పష్టం చేశారు. కేటీఆర్‌ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే నోటీసులు పంపించడం ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన? అని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన నిలబడే కేటీఆర్ పోరాటాన్ని ఆపలేరని కంచర్ల రవి గౌడ్ తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్, ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, వినయ్ వంశీ, నవీన్ రాజు, శ్రీకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల సందడి

### -బిఆర్ఎస్ అభ్యర్థుల కార్యాలయాలు సిద్ధం




తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణంలో రానున్న మున్సిపల్ ఎన్నికలకు బిఆర్?ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధమవుతోంది. ఇప్పటికే అభ్యర్థులు ఎన్నికల రంగంలోకి దిగగా, పట్టణంలోని పలు వార్డుల్లో బిఆర్?ఎస్ అభ్యర్థుల కార్యాలయాలు వరుసగా సిద్ధమవుతున్నాయి. పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, నేతల ఫోటోలతో కార్యాలయాలు ఆకర్షణీయంగా ముస్తాబవుతున్నాయి. ప్రతి వార్డులో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. ఇంటింటి ప్రచారం, సమావేశాలు, కాలనీల వారీగా చర్చలు నిర్వహించేందుకు కార్యాలయాలను కేంద్రంగా చేసుకొని వ్యూహాలు రూపొందిస్తున్నారు. అనుభవం కలిగిన నేతలతో పాటు యువ నాయకులు కూడా ముందుండి పనిచేస్తుండటంతో బిఆర్?ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిఆర్?ఎస్ పార్టీ పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గత పాలనలో చేపట్టిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. రానున్న రోజుల్లో ప్రచారం మరింత ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

### -నివాళులర్పించిన కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం



తెలంగాణ పత్రిక జనవరి 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక 51 వ డివిజన్ కార్పొరేటర్ ఘన నివాళులు అర్పించడం జరిగింది నగరంలో నేడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో నేతాజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఆయన చూపిన దేశభక్తి మార్గం యువతకు స్ఫూర్తి దాయకమని ఈదేశం కోసం తన ప్రాణాలు అంకితం చేసిన మహా నీయుడు నేతాజీ అని కొనియాడారు.

ఈకార్యక్రమంలో స్థానిక పెద్దలు, బోజెడ్ల ప్రభాకర్, డి. రాములు, ఎండి పాషా, ఎం. రమేష్, ఈఎన్ రెడ్డి, కెవి రామారావు, రాజు బోజెడ్ల ప్రసాద్, నేతాజీ రోడ్ ప్రజలు పాల్గొనడం జరిగింది

# మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి!

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

జనవరి 23 (తెలంగాణ పత్రిక):

మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కాటారం నుండి మహా ముత్తారం వరకు, భూపాలపల్లి నుండి గొల్ల బుద్దారం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారుల మరమ్మత్తులు, గుంతల పూడ్చివేత, రోడ్డు వెడల్పు, సైన్?బోర్డుల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కమలాపూర్?లో జరుగనున్న మినీ మేడారం జాతర



ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పార్కింగ్ సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణా నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని



శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మినీ మేడారం ఆలయ పూజారులకు భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ బి రమేష్, తహసీల్దార్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

-మొదటిపేజీ **తరువాయి:** ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వేర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం మహోత్సవం



కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 23

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో పంచముఖ హనుమాన్ దేవాలయంలో శుక్రవారం రోజున బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పురోహితులు నారంభట్ల నరేష్ శర్మ జ్ఞాన సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి తల్లిదండ్రులతో పిల్లలకు పలకలపై అక్షరాలు దిద్దించారు.చదువుల తల్లి సరస్వతి మాత వసంత పంచమి పండుగ రోజున పంచాంగ దోషాలు ఉండవని, ఈ రోజున అక్షరాభ్యాసం చేయడం చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదిని వేయడమేనని తెలిపారు. సరస్వతి దేవి కృపతో పిల్లల విద్యాభ్యాసం సాఫీగా జరగాలని పిల్లల తల్లిదండ్రులు సరస్వతి మాతను వేడుకున్నారు. అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదాం రవి,ఉపసర్పంచ్ చిట్యాఠి మల్లయ్య,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గాండ్ల స్వామి,మాజీ డైరెక్టర్ నాంపెల్లి శ్రీధర్,పాక్స్ మాజీ ఛైర్మెన్ చుక్క దేవరాజం,గాందారి శ్రీనివాస్,కాసోజీ ప్రతాప్,సిరిమల్లె రాజశేఖర్,ముంజ వీరేందర్,మల్యాల శ్రీకర్,ముంజ వెంకటేష్,సాయి,గణేష్ పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో డీజీపీ శివధర్ రెడ్డి పర్యటన

### -రెండు పోలీసు స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవం




నిజామాబాద్ బ్యూరో, జనవరి 23, తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీస్ శివధర్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య డీజీపీకి ఘన స్వాగతం పలికారు. బైపాస్ కు దగ్గరలో నిర్మించిన నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్, దాస్ నగర్ వద్ద మాక్లూర్ పోలీసు స్టేషన్ భవనాలకు డీజీపీ ప్రారంభోత్సంవాలు చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, సీపీ సాయి చైతన్య ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# బల్దియా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### -చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం -- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 23 తెలంగాణ పత్రిక

పటాన్చెరు, అమీన్పూర్ జీహెచ?ంసీ సర్కిళ్ల పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. ఇటీవల బల్దియా పరిధిలో నూతనంగా ఏర్పడిన బొల్లారం, అమీన్పూర్, తెల్లాపూర్, ముత్తంగి, జేపీ కాలనీ, బీరంగూడ డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, అండర్?గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 27న భారతి నగర్, రామచంద్రపురం, 28న పటాన్చెరు డివిజన్ పరిధిలో మొత్తం రూ. 9 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. అదేవిధంగా, అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిళ్ల పరిధిలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చెత్త డంపింగ్ కోసం ఐదు ఎకరాల భూమి కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని చెప్పారు. భూమి కేటాయింపు పూర్తయ్యే వరకు ప్రస్తుతం చెత్త డంపింగ్ నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ద్వారానే కార్యకలాపాలు కొనసాగించేలా జీహెచ?ంసీ కమిషనర్?ను కోరినట్లు తెలిపారు.ఈ సమావేశంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, డీఈ వెంకటరమణ, ఏఈలు సునీల్, శివ, దివ్యతేజ, లావణ్య, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి



పెద్దగూదూరు/కొత్తగూడ/గంగారం:-జనవరి 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని వెంగంపేట గ్రామ పంచాయితీకి చెందిన, ఇద్దరు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు లావుడ్యా రమ, జరుపుల సుశీలకు శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుగులోత్ జవహర్, ఉపసర్పంచ్ కట్ల భవాని విష్ణు కళ్యాణలక్ష్మి చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంద్రకోట ఉపేంద్ర, బానోత్ రవికుమార్, ఎర్రబోతుల యాదగిరి, భద్రు పాల్గొన్నారు.

# వీణవంక శుక్రవార సంతకు మధ్యాహ్నం తప్పని ట్రాఫిక్ తిప్పలు

-తీరు మార్చుకొని ఇసుక లారీ డ్రైవర్లు...

వీణవంక ప్రతినిధి, జనవరి 23 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వార సంతకు ఇసుక లారీల రాకపోకలతో మిట్ట మధ్యాహ్నం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వీణవంక మండల వ్యాప్తంగా ఏ రహదారిని చూసిన ఇసుక లారీల మహా జాతర కనిపిస్తుంది. మండల కేంద్రంలో వారం రోజుల్లో మొదలుకానున్న సమ్మక్క- సారలమ్మ ఉత్సవాలు గ్రామాల్లో ఇప్పుడే మొదలయ్యాయి. శుక్రవారం వనదేవతలకు ఎత్తు బంగారాలను సమర్పించుకునేందుకు సుదూర ప్రాంతాల ఉండి వచ్చిన భక్తులతో బస్టాండ్ ఏరియా జనసందడితో రద్దీగా మారింది . కానీ, వీణవంక కేంద్రంలో పండుగ వాతావరణం ఏర్పడినప్పటికీ ఇసుక లారీలు రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. వారసంతలో ఒకవైపు ఇసుక లారీలు, మరోవైపు వ్యాపారస్తుల ట్రాలీలతో వారసంత వాహనాలతో రద్దీగా మారింది. వాహనాలు ఎదురెదురుగా రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి, వాహనదారులు, పాదాచారులు సైతం ఇసుక లారీలకు భయపడుతూ పక్కకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇసుక లారీల ఇష్టారాజ్యంతో వారసంతలో వ్యాపారస్తులు, విక్రయదారులు, వినియోగదారులు సైతం భయపడే పరిస్థితులు దాపరించాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని, ప్రతి శుక్రవార వారసంత లో మధ్యాహ్న సమయంలో నుండి ఇసుక లారీలను దారి మళ్లించాలి, ట్రాఫిక్ ను నియంత్రించి, వినియోగదారులకు వ్యాపారస్తులకు సహకరించాలని వేడుకుంటున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం



మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 23: (తెలంగాణ పత్రిక):-

దామచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలంలో పుచ్చకాయల గూడెం అంగన్వాడి సెంటర్ లో సిడిపిఓ ఆదేశానుసారము వసంత పంచమి సందర్భముగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె.నాగమణి, సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న, వార్డ్ మెంబర్ మాడుగుల మంగమ్మ ధనుంజయ్, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు, నేర్పిస్తారని ఎల్కేజీ, యూకేజీ, పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి టీచర్ వడ్డే సరిత, ఎల్ గీత ఆయలు, ఆశ వర్కర్లు, బొడ్డుపల్లి మంగమ్మ, పిల్లల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం : జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 23( తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై



విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, జనవరి 23 తెలంగాణ పత్రిక



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం. రాజు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన దేశభక్తి, త్యాగస్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్కానిపేట గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు మామిడి సుశీల, చేరాల వంశీ, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి నరేష్, సీనియర్ నాయకులు ఒగ్గు రమేష్, కొట్టే వెంకన్న, గడ్డం రవీందర్ రెడ్డి, కునబోయిన దేవయ్య, మామిడి రాజు హాజరయ్యారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు విజయ, అరుణ, బాబాయి, బీఎల్ఓ రహిమున్నిస, నర్సయ్య, యువజన సంఘాల నాయకులు ఎర్రోజు రవితేజ, ఎర్రోజు సంతోష్ కుమార్, ఎలుక రాము, దయ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కొత్త తరహా సైబర్ మోసాలు

-తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా పని చేస్తోంది
-రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

నిజామాబాద్ బ్యూరో, జనవరి 23, తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా పనిచేస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి నిజామాబాద్ లో స్పష్టం చేశారు. ఇటీవల కొత్త తరహా సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని చెప్పారు. మోసగాళ్లు డాట్ వెబ్ ద్వారా ఇల్లీగల్ వస్తువులు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ ను ప్రజలు నమ్మొద్దని డీజీపీ సూచించారు. నేటి సమాజం లో ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవ్ కలిగి ఉండాలని చుట్టూ పరిసరాలను కనిపెడుతుండాలని జాగ్రత్తలు చెప్పారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్న వారి శాఖ పెరిగిందని, సంవత్సరంలో 7 వేలకు పైచిలుకు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ నిబంధనలు పాటించకపోవటం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అందుకే అవగాహన కోసం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టామని వివరించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని కార్లలో సీట్ బెల్ట్ ధరించాలని డీజీపీ శివదర్ రెడ్డి సూచనలు చేశారు..

# స్వాతంత్ర సమరయోధుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహణ

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 23 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని యువజన వికాస సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల ఆవరణలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 77 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన, ర్యాలీ కార్యక్రమాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలన



నుంచి దేశ విముక్తికి పోరాడిన మహోన్నత నాయకుల్లో సుభాష్ చంద్రబోస్ ఒకరని అన్నారు. ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తి నేటితరం యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్



రెడ్డి, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, పృథ్వీరాజ్, శ్రీధర్ చారి, రుద్రారం శంకర్, అధ్యాపకులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలపై శేరిలింగంపల్లి బీ ఆర్ ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ నిరసన

-జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట
బీ ఆర్ ఎస్ శ్రేణుల ఆందోళన

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 23,(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని, ముఖ్యంగా సిట్ పేరుతో బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?ను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట తీవ్ర నిరసన చేపట్టారు. ఈ ఆందోళనకు బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్?,తో పాటు బీ ఆర్ ఎస్నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి,కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలను తాము తలవంచి అంగీకరించబోమని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్, మాట్లాడుతూ,సిట్ పేరుతో కేటీఆర్?,ను ఇబ్బంది పెట్టాలనే సీఎం రేవంత్ రెడ్డి, కుట్రలు తెలంగాణ ప్రజలందరికీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి డ్రామాలకు పాల్పడుతున్నారు. రేవంత్ డ్రామాలను ప్రజలు చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.దకేటీఆర్?,ను



కేసులతో ఆపలేరని, అక్రమ కేసులతో భయపెట్టే ప్రయత్నాలు బీ ఆర్ ఎస్,ను మరింత బలోపేతం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. మా నాయకుడు కేటీఆర్?,పై అక్రమ కేసులు నమోదు చేసినా, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటాం. కేటీఆర్?,ను చూసే సీఎం రేవంత్ రెడ్డి, భయపడుతున్నాడు. అందుకే కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నారు అని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో తన రాజకీయ కుట్రలను కొనసాగించనివ్వబోమని, కాంగ్రెస్ కుంభకోణాలపై అలుపెరగని పోరాటం చేస్తామని హెచ్చరించారు. కడిగిన ముత్యంలా మా నాయకుడు కేటీఆర్ బయటకు వస్తారు. సత్యం ఎప్పటికైనా గెలుస్తుంది



అని ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరసన సందర్భంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా చిర్రా రవీందర్ యాదవ్?తో పాటు బీ ఆర్ ఎస్పార్టీ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. పోలీసుల చర్యను బీ ఆర్ ఎస్నాయకులు ఖండిస్తూ, ఇది ప్రజాస్వామ్య గొంతు నొక్కే ప్రయత్నమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు..

# విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన మరింత పెంపొందించాలి --- ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 23

దమ్మపేట మండల కేంద్రంలో సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రయివేట్ పాఠశాల నందు యాజమాన్యం ప్రత్యేకంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ 2025--26 కార్యక్రమానికి శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు చిన్న వయసులోనే విద్యార్థులు చూపిన సృజనాత్మకత శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలన్నారు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి సైన్స్ ఫెయిర్? కార్యక్రమాల



ద్వారా ప్రయోగాత్మక జ్ఞానం సంపాదించాలన్నారు శాస్త్ర సాంకేతిక విద్య అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే కార్యక్రమాలను మరింత ప్రోత్సహిస్తామన్నారు పాఠశాల యాజమాన్యం ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి



వీరభద్రరావు , స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి , మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు , దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి ప్రజా ప్రతినిధులు, చిన్నంశెట్టి యుగంధర్ , పగడాల రాంబాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ జిల్లా వాసులకు గుడ్ న్యూస్-మేడారం జాతరకు నిజామాబాద్ నుంచి రైళ్లు

నిజామాబాద్ బ్యూరో, జనవరి 23, తెలంగాణ పత్రిక

మేడారం జాతరకు వెళ్ళే నిజామాబాద్ జిల్లా భక్తులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. మేడారం కోసం చరిత్రలో తొలిసారి నిజామాబాద్ నుంచి రైళ్లు నడపనుంది. నిజామాబాద్ నుంచి మేడారం జాతరకు జనసాధారణ్ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో రైలు నంబరు 07499 నిజామాబాద్ నుంచి బయలు దేరి వరంగల్ కు వెళు తుంది. రైలు నంబరు 07500 వరంగల్ నుంచి బయలు దేరి నిజామాబాద్ వరకు వస్తుంది.. ఇలా రోజూ అప్ అండ్ డౌన్ నాలుగు ట్రిప్పులు నడుస్తాయి.. 28 నుంచి 31 తేదీల్లో వరంగల్-నిజామాబాద్ (07500) వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలు కామారెడ్డి, అక్కన్నపేట, మిర్జాపల్లి, వడియారమ్, మనోహరాబాబాద్, మేడ్చల్, బొల్లారం, మౌలాలి, చర్లపల్లి, ఘట్ కేసర్, బీబీనగర్, వంగపల్లి, ఆలేరు, జనగామ, రఘునాథ్ పల్లి, ఘన్పూర్, పెండ్యాల్,



కాజీపేటలో హాల్టింగ్ మీదుగా కల్పించారు. ఇక ఆదిలాబాద్ వైపు కూడా రైళ్లు వచ్చాయి. అవి కూడా నిజామాబాద్ మీదుగా ప్రయాణం చేయడం చెప్పుకోదగ్గ విషయం. ఈ నెల 28న రైలు నంబరు 07501 ఆదిలాబాద్ నుంచి వయా నిజామాబాద్, పెద్దపల్లి మీదుగా కాజీపేట్ కు, ఈ నెల 29న 07502 నంబరు రైలు కాజీపేట్ నుంచి నిజామాబాద్, పెద్దపల్లి మీదుగా ఆదిలాబాద్ కు ఒక్కో ట్రిప్పు చొప్పున నడవనుంది. కాజీపేట-ఆదిలాబాద్ మధ్య అంబరి, కిన్వాట్, ధనోరా దక్కన్,




సహస్రకుండ్, హిమాయత్ నగర్, హద్గాన్లోడ్, బోకర్, ముద్కెడ్, ఉమ్రి, ధర్మబాద్, బాసర, నిజామాబాద్, ఆర్మూర్, మోర్తాడ్, మెట్పల్లి, కోరుట్ల, లింగంపేట్ జగిత్యాల, గంగాధర, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, కొలనూర్, జమ్మికుంట, ఉప్పల్, హసన్ పర్తిలో హాల్టింగ్ కల్పించారు.. ఇలా మేడారం జాతర కోసం నిజామాబాద్ నుంచి రైళ్లు కేటాయించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సిపీఆర్వో శ్రీధర్ కోరారు...

# జగిత్యాల లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

-సరస్వతి ,లలితమాత, ధన్వశీతరి ఆలయాల్లో సరస్వతీ పూజలు.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జనవరి 23

జగిత్యాల జిల్లాలో వసంతపంచమి సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.ముఖ్యంగా సరస్వతి మాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగిత్యాల సమీపంలోని నూకపల్లిలోనీ సరస్వతి ఆలయంలో అమ్మవారికి చిన్నారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మాకు మంచి చదువులు అబ్బేలా దీవించాలని పుస్తకాలు పెట్టి మొక్కుకున్నారు. పొలాస లలితమాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మహిళలు శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేశారు. లలితసహస్ర నామ పారాయణం చేసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు.సూర్య ధన్వంతరి దేవాలయంలో వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ సూర్య ఆంజనేయ స్వామి ఉపాలయానికి శుక్రవారం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధనలక్ష్మి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకము, తామర పువ్వులతో అమ్మ వారికి ధనలక్ష్మి యాగం, కుంకుమ పూజ అనంతరం లక్కి డ్రా తీసి ముగ్గురు మాతలకు చీరలు ఇచ్చారు.గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో శివ పురాణ ప్రవచనం నాల్గవ రోజు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర్ శర్మ శివ పురాణం గురించి ఆసక్తికరంగా వివరించారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట



రాజన్న, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్?, ఆలయ ప్రెసిడెంట్ ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, చెల్లం స్వరూప, మహేందర్, సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి,తావుట్ రాంచంద్రం, ఉటూరి కళ్యాణి, ఉటూరి హరీష్, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, ధర్మకర్తలు వొడ్నాల లత, భారతాల గీత, సభ్యులు జయ శ్రీ, సుజాత,శ్రీ నిజ,రంగ స్వప్న,పాంపట్టి సులోచన, వనజ, ఉటూరి అర్చన, శైలజ, జంగిలి విజయ, రజిత, ప్రసన్న,హర్షిణి, జమున, భాగ్య లక్ష్మి, తిరుపతి, అర్చకులు గుంటి జగదీశ్వర్, అజయ్ శర్మ, ప్రణయ్? కుమార్?, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోడ్రైనేజీ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, జనవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వెలుపల ఉన్న డ్రైనేజీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. డ్రైనేజీ సమస్యల వల్ల పాఠశాల పరిసరాల్లో అసౌకర్యం ఏర్పడుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో డ్రైనేజీ పనుల స్థితిగతులను వెరిఫై చేయించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్? ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిశుభ్రత పాటించాలని , పిచ్చి మొక్కలు తొలగించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బీ ఆర్ ఎస్ అండ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం లోని మడగూడ గ్రామం లో, యాప కిరణ్ ఇల్లు ఇటీవల విద్యుత్ఘానికి కాలిపోవడంతో కొత్తగూడ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ ఆధ్వర్యంలో, శుక్రవారం రోజున వారిని పరామర్శించి, శ్రీ రామక్రిష్ణ సేవా ట్రస్ట్ 5000 రూపాయలు, కొత్తగూడ బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున 5000 రూపాయలు. మొత్తం 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బడిష నాగ రమేష్ కు కొత్తగూడ బీ ఆర్ ఎస్ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు,బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలోబీ ఆర్ ఎస్ మండల నాయకులు కొత్తగూడ మాజీ ఎంపిటిసి, సర్పంచ్ భూపతి తిరుపతి, వెలుబెల్లి ఎంపిటిసి మోకాళ్ళ సంతోశారాణి వెంకటేష్, సీనియర్ నాయకులు ఈసం సురేష్, సోలం శ్రవణ్, సంగి మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి

-మండల విద్యాశాఖ అధికారి జి కళావతి



దేవరుప్పుల, జనవరి 23 (తెలంగాణ పత్రిక):

రోడ్డు భద్రతా నియమాలను అందరూ పాటించాలని మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతి అన్నారు. శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెం జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో రోడ్డు భద్రతపై మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించడమే కాకుండా, రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఇంట్లో అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్విజ్ పోటీలలో జెడ్ పి హెచ్ ఎస్ సింగరాజుపల్లి పాఠశాలకు చెందిన సింధుశ్రీ ప్రథమ స్థానం, జడ్పిహెచస్ కామారెడ్డి గూడెం పాఠశాలకు చెందిన అశ్విత ద్వితీయ స్థానం, జడ్పిహెచస్ చిన్నమడూరు పాఠశాల కు చెందిన యశ్వంత్ తృతీయ స్థానం పొందారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు ఎస్ సురేష్ బాబు, వై పద్మావతి, అనిత, యాక స్వామి, మంజుల, రామ్ చందర్, రవీందర్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను చూసి రేవంత్ రెడ్డికి వణుకు పుడుతుంది

-కక్షసాధింపు తోని నోటీసులు

-మాజీ ఉప సర్పంచ్ సింగారపు నాగరాజు గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజు గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో నోటీసులు, కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు ప్రశ్నించే గొంతును అణచివేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ రాజకీయ డ్రామా నడుస్తోందని, ఇది ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ ను ఏమీ చేయలేరని, ఆయన ప్రజల విశ్వాసం పొందిన నాయకుడని స్పష్టం చేశారు. కేటీఆర్?ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే నోటీసులు పంపించడం ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన? అని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన నిలబడే కేటీఆర్ పోరాటాన్ని ఆపలేరని నాగరాజు తేల్చి చెప్పారు

# 25,న ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రం ఆవిష్కరణ.



మునగాల : జనవరి 23 (తెలంగాణ పత్రిక)

స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25న గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం కరపత్రవిష్కరణను శుక్రవారం మునగాల మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నర్సింహా పురం శ్రీ కోదండరామ స్వామి సేవా సమితి సౌజన్యంతో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ యామిని, స్థానిక ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు సూర్యాపేట లయన్స్ క్లబ్ వారిచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శైలజా, విజయ రాఘవపురం నరసింహపురం పంచాయతీ కార్యదర్శులు. ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా అంగన్వాడిలో అక్షరాభ్యాసం

**ఇల్లంతకుంట జనవరి 23 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి రెడ్డి పల్లె గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పండుగ సునీత తిరుపతి, వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వర్ష, ఆయా రేణుక, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్, ఉప సర్పంచ్ మల్లమారి శ్రీనివాస్, వార్డు సభ్యులు కుమ్మరవేణి వెంకన్న, కీర్తి, సాయి, పండుగ సాహితి, విలాసాగరం మాధవి, స్కూల్ చైర్మన్ వోల్లాల జమున పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా క్రిందపడి ఉన్న ఆర్ అండ్ బి గ్రామాల సూచిక

**వీణవంక ప్రతినిధి, జనవరి 23( తెలంగాణ పత్రిక).**



వీణవంక మండల కేంద్రంలోని కల్వల రోడ్డు మార్గమధ్యంలో బస్టాండ్ సమీపాన కిడిసిసి బ్యాంక్ ముందు ఆర్ అండ్ బి గ్రామాల సూచిక అనుమానస్పదంగా కిందపడి ఉండడం శోచనయంగా మారింది. బస్టాండుకు అతి దగ్గరలో ఉన్న గ్రామాల సూచిక క్రింద పడిపోవడం పలు అనుమానాలు రేకెత్తిస్తుంది. గ్రామాల సూచికను ఏదైనా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టినట్లయితే, సూచిక విరిగిపోయి ఉండాలి..?, వెనుక నుండి వాహనం ఢీ కొట్టిన వంగి ఉండాలి..?,కానీ ఎలాంటి డామేజ్ లేకుండా గ్రామాల సూచికను విప్పి క్రింద పెట్టినట్లుగా కనబడుతుంది. ఇటీవల కనీసం బరువైన గాలులు వీయలేదు..?, ఎప్పుడు కనివిని ఎరగని రీతిలో ఒక్లీ గ్రామాల సూచిక బోర్డు కింద పడి ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని, రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, ప్రమాదాల నివారణకై క్రిందపడి ఉన్న గ్రామాల సూచిక బోర్డును యధావిధిగా అమర్చాలని, ప్రయాణికులు, వాహనదారులు, మేధావులు కోరుతున్నారు.

# బీటీ రోడ్డు పనుల పరిశీలన



**ముధోల్:23జనవరి(తెలంగాణ పత్రిక)**

మండలంలోని అష్ట గ్రామంలో కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ రావుల లావణ్య–శ్రీనివాస్ పరిశీలించారు. బీటీ రోడ్డు కొలతలను పరిశీలించి రోడ్డు వెడల్పు గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను సక్రమంగా రోడ్డు నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ రోడ్డు పరిశీలనలో యువ నాయకులు లోలం మురళీ, కనకాపురం అనిల్, మొగులాజి పోశెట్టి, బాబురావు, పోశెట్టి తోపాటు తదితరులు ఉన్నారు

## అసెంబ్లీ వేదికగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రస్తావిస్తా ఎమ్మెల్యే జారె

**తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 23**

దమ్మపేట మండలం మందలపల్లి సెంటర్ నందు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు పరిసరాల పరిశుభ్రతలో భాగంగా వీధులను శుభ్రం చేస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా వారి వెంట పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చీపురు పట్టుకుని రోడ్ల వెంట చెత్తను తొలగిస్తూ శుభ్రత పనుల్లో భాగస్వాములయ్యారు పారిశుధ్య కార్మికులు గ్రామాల పరిశుభ్రత కోసం చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని తెలిపారు ఎండా వానా తేడా లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కార్మికులు చేస్తున్న కృషికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు అనంతరం పారిశుధ్య కార్మికులతో కాసేపు ముచ్చటించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీ వేదికగా ప్రస్తావిస్తానని వారికి భరోసా ఇచ్చారు

# రోడ్డు భద్రతతోనే ప్రాణ రక్షణ

**-గోల్డెన్ అవర్‌లో ఉచిత చికిత్సతో ప్రమాద మృతులకు అడ్డుకట్ట**

**-డిఫెన్సివ్ డ్రైవింగ్ తప్పనిసరి : ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం ప్రతినిధి ఎ జనవరి 23 (తెలంగాణ పత్రిక)**




కొత్తగూడెం బస్ డిపోలో డిపో మేనేజర్ (డీఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ఆర్టీసీ డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రూల్స్‌కు కట్టుబడి వాహనాలు నడపాలని సూచించారు. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు శిక్షణ కార్యక్రమాలు, మెడికల్ ఫిట్‌నెస్ పరీక్షలు, నిరంతర చెకింగ్స్ నిర్వహిస్తూ ఆర్టీసీ సంస్థ ప్రజల బాధ్యతను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అందించే “గోల్డెన్ అవర్ క్యాష్ లెస్ ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ స్కీమ్” ఎంతో కీలకమని ఎస్పీ వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి ఒక గంటలో (గోల్డెన్ అవర్) బాధితుడిని సమీప ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తే ఎలాంటి డబ్బు అడగకుండా అత్యవసర చికిత్స అందిస్తారని తెలిపారు. ఈ సమయంలో గుర్తింపు కార్డులు, బీమా వివరాలు అవసరం లేదని, ప్రాణాలు కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్రమశిక్షణ కలిగిన డ్రైవర్లే రోడ్డు భద్రతకు పునాది అని పేర్కొన్న ఎస్పీ, ప్రజలను కాపాడే ఆర్టీసీ డ్రైవర్లు కూడా కాకీ యూనిఫాం ధరించడం వెనుక బాధ్యతాభావం ఉందని, ప్రజల రక్షణ కోసం పోలీసులు కూడా అదే కాకీ యూనిఫాం ధరిస్తారని వ్యాఖ్యానించారు. అలాగే ఇటీవల పార్టీ బస్సుల ద్వారా గంజాయి రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బస్సుల్లో అనుమానాస్పద బ్యాగులు, సరుకులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యంగా పనిచేయాలని, అలాగే ప్రమాదం జరిగినప్పుడు 108 అంబులెన్స్?కు వెంటనే సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23/01/26**

ఈరోజు గద్వాల జిల్లా లో నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీశ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి పరశు రాముడు స్వామి దేవాలయం మాఘమాసం వసంత పంచమి సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే దంపతులు శ్రీమతి ఒ శ్రీ బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగింది. ముందుగా వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు . ఎమ్మెల్యే దంపతులకు ఆలయం కమిటీ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో ఈవో పురేందర్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, డైరెక్టర్ చంద్రశేఖర్,



నాయకులు వంట భాస్కర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23/01/26**

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ




ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు



విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్, టీచర్స్ ల మెగా సమావేశం





**ఎద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–**

మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల గూడూరు యందు, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరశు రాములు అధ్యక్షత వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థులు వారి ప్రగతిని గురించి అధ్యాపకుల ద్వారా తెలుసుకున్నారు. అలాగే కళాశాలలో జరుగుతున్న అభివృద్ధిని వీక్షించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించిన ల్యాబ్ పరికరాలను, డిజిటల్ క్లాసు రూములను పరిశీలించారు. రాబోయే పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంలో తల్లిదండ్రులు ఇంటి వద్ద ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రిన్సిపాల్ సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు. అధ్యాపకులు టి. శ్రీధర్ సింగ్, చిట్టిబాబు, రమేష్, కృష్ణ, మహేందర్, గీత, అనురాధ, రవికుమార్, సతీష్, మమత, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 23 తెలంగాణ పత్రిక**

రామంతాపూర్ చిన్న చెరువు మైదానంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో బి ఎల్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆకర్షితులై శారీరకంగా మానసికంగా దృఢంగా ఎదగాలని ఆకాంక్షించారు ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి పసుల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు క్రీడాకారులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఏజెంట్లు ఐక్యంతోనే సమస్యల పరిష్కారం సాధ్యం -- భీమిశెట్టి మార్కండేయులు

**జనవరి 23( తెలంగాణ పత్రిక)**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం వైద్యసంస్థ హాల్?లో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన సదస్సు శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనరల్ సెక్రటరీ భీమిశెట్టి మార్కండేయులు మాట్లాడుతూ, ఏజెంట్లు ఐక్యంగా ఉంటే తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భారతీయ జీవిత బీమా సంస్థ 1956 సెప్టెంబర్ 1న స్థాపితమై, దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బీమా సంస్థగా ఎదిగినదని చెప్పారు. సుమారు ముప్పై మూడు లక్షల కోట్ల రూపాయల జీవిత నిధితో కోట్లాది పాలసీదారులకు నమ్మకమైన సేవలందిస్తున్న ఏకైక బీమా సంస్థ ఇది మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం పదమూడు లక్షల మంది ఏజెంట్లతో బీమా సంస్థ దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆదారంగా ఉందని చెప్పారు. 1964 అక్టోబర్ 2న భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య స్థాపించబడినట్లు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు లక్షలాది ఏజెంట్లతో విస్తరించి, ఏజెంట్లకు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఏకైక సమాఖ్య ఇదేనని భీమిశెట్టి మార్కండేయులు గర్వంగా తెలిపారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ఫలితాలను సాధిస్తున్న సమాఖ్య ఇదేనని చెప్పారు.
జాతీయ నాయకత్వం గళమెత్తి పాలసీలపై విధించిన సరసరితి పన్ను రద్దు సాధించబడినదని తెలిపారు. మిగిలిన సమస్యలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించదని, ఇది ఏజెంట్లకు శుభఫలితమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాలలో, ముఖ్యంగా దక్షిణ మధ్య ప్రాంతంలోని పదకొండు విభాగాలలో సమాఖ్య పటిష్టమైన న్యాయపోరాటాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఏజెంట్ల హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత కోసం సమాఖ్య నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పోలూరు సత్యనారాయణ, కన్వీనర్ ఎం.డి.ఏ. రెహమాన్, కో-కన్వీనర్ పెద్దిరెడ్డి గోపికృష్ణ, ధారా రమేష్, మాదాస శ్రీనివాస్, ఆకుల వీరస్వామి, మిడతనపల్లి శ్రీనివాస్, శివనాదుల జగన్, కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సుమన్, అసిస్టెంట్ మేనేజర్ శైలజ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ వాసి తూముల శ్రీలత కు పి హెచ్ డి డాక్టరేట్ పట్టా

**మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 23:(తెలంగాణ పత్రిక):-**



మిర్యాలగూడ పట్టణ రెడ్డి కాలనీకి చెందిన విద్యుత్ శాఖ రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ తూముల నారాయణ,సుగుణ కూతురు ఏకైక పుత్రిక ఆమెకి ఉస్మానియా యూనివర్సిటీ వారు కంప్యూటర్ సైన్స్ విభాగంలో పి.హెచ్.డి డాక్టరేట్ పట్టా బహుకరించారు. వీరు స్మార్ట్ సీడ్స్ సెలక్షన్ మరియు క్రాప్ ఈల్డ్ ప్రిడిక్షన్ అనే అంశం మీద కార్న్ షీడ్, మైజ్ షీడ్ మరియు ఇండియన్ ఇండియన్ ఈల్డ్ డేటా సెట్స్ ఆధారంగా మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ లో పరిశోధన సాగించి ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ పివి సుధా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు, ఈ పరిశోధన వల్ల మన్నికైన సీడ్స్ ని ఆటోమేటిక్గా చేసుకొని తద్వారా రైతులు పంట దిగుబడిని పెంచుకోవడానికి రైతులకు, వ్యవసాయ నిపుణులకు ఎంతగానో ఉపయోగకరమైనది అని తెలిపారు. శ్రీలత తూముల నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నివాసులు వీరు పదవ తరగతి, మరియు ఇంటర్, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్( బి.సి.ఏ ) టౌన్ ఫస్ట్ ర్యాంక్ లో పూర్తి చేశారు, నారాయణగూడ రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఎం.ఎస్.ఐ. ఎస్ (పీజీ) మరియు జేఎన్టీయూ కూకట్పల్లి నుండి ఎం.టెక్ పట్టా సాధించి, రెడ్డి ఉమెన్స్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహించి ప్రస్తుతం తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీ షాద్నగర్ లో లెక్చరర్ గా కొనసాగుతున్నారు. శ్రీలత సాధించిన విజయానికి ప్రతి ఒక్కరు అభినందనలు తెలియజేసినరు,



విద్యుత్ శాఖకు చెందిన రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నేతినూరి దామోదర్, 327 యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు గొడిశాల ముత్తయ్య, నేతి నూరి రిషీర, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడి రెక్క రవికుమార్, సబ్ ఇంజనీర్ సీతారామారావు, రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ నామిరెడ్డి దయాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బంధువులు తదితరులు అభినందించారు.

# కృష్ణా నీరు రోడ్డుపాలు పట్టించుకోని అధికారులు

**చండూరు మండలం జనవరి 23 (తెలంగాణ పత్రిక):-**



చండూరు మునిసిపాలిటీలో పోలీస్ స్టేషన్ దగ్గరలో తాస్కాన్ని గూడెం, శిరిదేపల్లి, బోడంగిపర్తి గ్రామాల ప్రజలకు మంచినీరు అందించే పైపు పగిలి గత రెండు నెలల నుండి నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. కొన్ని కాలనీల్లో తాగునీరు లేక అవస్థలు పడుతుంటే ఇక్కడేమో వృధాగా నీరు పోతోందని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని పైపులైన్ బాగుచేయాలని ప్రజలు కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# రబీంద్రలో వసంత పంచమి వేడుకలు

**-పాఠశాలల్లో చిన్నారులకు**
**అక్షరభ్యాసాలు**


**ముధోల్:23జనవరి(తెలంగాణ పత్రిక )**



వసంతపంచమిని పర్వదినాన్ని పురస్కరించుకొని ముధోల్ లోని రబింద్ర పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య తల్లింద్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరభ్యాసం చేయించారు. అంతకుముందు చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు. దీంతో పలువురు విద్యార్థులు వసంత పంచమి సందర్భంగా ప్రవేశాలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్, డైరెక్టర్ పోతన్న యాదవ్,భీమ్ రావు దేశాయ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృత పర్యటన

**కామారెడ్డి ,జనవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామాఎల్లారెడ్డి మున్సిపాలిటీ 10వ వార్డులో మదన్ మోహన్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.5 లక్షలు, ముస్లిం కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.5 లక్షలు, మదర్సా గది నిర్మాణానికి రూ.2 లక్షల నిధులను మంజూరు చేస్తూ సంబంధిత ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.వార్డు సభ్యులు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 10వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డులో మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నందుకు స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో కొనసాగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బండి వెంకటేశ్వర్లు కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**తెలంగాణ పత్రిక జనవరి 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**



చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ వాసి, మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్?సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నామ వెంట బీఆర్ఎస్ మంకెన రమేష్, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

**-27వ వార్డు ప్రజలకు అభ్యర్థన**
**-జనసేన కౌన్సిలర్ అభ్యర్థి బొమ్మినేని రాకేష్**

**హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక)**

సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న తనని.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపించాలని 27వ వార్డు అభ్యర్థి, జనసేన యువ నాయకుడు బొమ్మినేని రాకేష్ కోరారు. మీడియాతో మాట్లాడుతూ... నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే అవగాహన కలిగిన నాయకులను మాత్రమే కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని పేర్కొన్నారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిగా.. 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటానని వెల్లడించారు.

**-జనమే నా బలం బలగం: రాకేష్**

27వ వార్డు ప్రజలే తన కుటుంబ సభ్యులని, ప్రజలే తన బలం, బలగమని జనసేన పార్టీ లీడర్ రాకేష్ పేర్కొన్నారు. వార్డు ప్రజల సమస్యలన్నింటినీ తాను చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ప్రతి పనికి తాను ముందు ఉంటానని, సేవకుడిగా కర్తవ్యం నిర్వహించడంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ప్రజలకు అవసరమైన అన్ని విషయాలపై తాను అవగాహన కలిగి ఉన్నానని, తనకు ఒకసారి అవకాశం ఇస్తే.. నాయకుడిగానే కాకుండా సేవకుడిగా ప్రతి ఒక్కరి పనిని తన భుజాల మీద వేసుకొని పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని, తనను రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను వినమ్రంగా జనసేన పార్టీ యువ నాయకుడు రాకేష్ వేడుకున్నారు.

# ఆమనగల్ మున్సిపాలిటీ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం.. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.

**ఆమనగల్లు జనవరి 23 తెలంగాణ పత్రిక**



కల్వకుర్తి తాలూకా గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చుక్క అల్లాజీ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గంగా రవిగౌడ్ నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో నేడు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరారు. వారికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ ఆమనగల్ మున్సిపాలిటీ గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేస్తామని తల్లోజు ఆచారి ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కూడా పార్టీ కోసం కష్టపడాలనీ తెలిపారు . ఎల్లప్పుడూ మీకు తోడుగా నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ తల్లోజు విజయ్ కృష్ణ, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, బిజెపి నాయకులు పద్మ ప్రశాంత్, పంచ మల్లయ్య, బుచ్చయ్య, ముక్తాల వెంకటయ్య, జానయ్య, గోవర్ధన్, విష్ణు చారి, వడ్డే రాజు, ఎర్రవోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 23**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం రోజున వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు తమ పిల్లలకు ఈ రోజున అక్షరాభ్యాసం చేయించడం వల్ల పిల్లలకు మంచి విద్యా బుద్దులు కలుగుతాయని నమ్మకం తో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి పంతుల వారి పద్మజ ఉపాధ్యాయులు చేపూరి బాలకిషన్ దేవరాజ్ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**-జనగామ జిల్లా ఏ ఎం వివో శ్వేత**

**దేవరుప్పుల, జనవరి 23 (తెలంగాణ పత్రిక):**



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేత అన్నారు. జిల్లా రవాణా శాఖ, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరుప్పుల లో నిర్వహించిన రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా అరైవ్ అండ్ ఆలైవ్ రోడ్డు సేఫ్టీ క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలన్నారు. మోటార్ సైకిల్ నడిపే వారందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, వారి ప్రాణాలను భద్రంగా ఉంచుకోవాలని కోరారు. అతి వేగంతో నడపరాదని, ముందు వెళ్లే వాహనానికి మధ్య దూరం పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అందుకు కొన్ని చట్టాలను ఉదాహరణగా ఇన్స్పెక్టర్ శ్వేత వివరించారు. కార్యక్రమంలో దేవరుప్పుల ఎంఈఓ గుంటిపల్లి కళావతి, సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ప్రొబెషనల్ డిప్యూటీ తహసిల్దార్ వేణు, కామారెడ్డి గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర కుమార్, దేవరుప్పుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సూప రిండెంట్ పుష్పలత, ఉపాధ్యాయులు వెంకటేష్, రమేష్, ప్రకాష్, రాజన్న, నవీన్, జయకర్, లక్ష్మణ్ జి, సురేష్ బాబు, లలిత, భాగ్యలక్ష్మి, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది? నరసింహులు, రవీందర్, రామచందర్, యాకస్వామి, మంజుల, ఆర్టీవో సిబ్బంది శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం పాఠశాలను సందర్శించిన డిఇఓ

**మెదక్ జిల్లాచిన్న శంకరంపేట జనవరి 23 (తెలంగాణ పత్రిక)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరారంలో సరస్వతి మాత విగ్రహము. గౌతమ బుద్ధుని విగ్రహము అలాగే నిర్మించబడ్డ సభ జిల్లా విద్యాధికారిగా ప్రస్తుతము జిల్లా డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న ప్రొఫెసర్.రాధా కిషన్ సందర్శించారు. దాతలను అభినందించడం జరిగింది. అలాగే పదవ తరగతి క్లాసును సందర్శించి విద్యార్థులకు రాబోవు వార్షిక పరీక్షల గురించి సలహాలు సూచనలు ఇస్తూ వారి భవిష్యత్తుకు సంబంధించిన విషయాలు తెలిపారు.. అలాగే వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా కనుల విందుగా జరిగింది..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి,, గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు గారు , ఉప సర్పంచ్ శ్రావణ బోయిన మల్లేశం, గ్రామ సెక్రెటరీ నాంపల్లి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం సార్ గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

తెలంగాణ పత్రిక


## వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తే చదువులో రాణిస్తారు

-సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్

దేవరుప్పుల, జనవరి 23 (తెలంగాణ పత్రిక):



వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే చదువులో మంచిగా రాణిస్తారని దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలకేంద్రం లోని అంగన్వాడీ కేంద్రాలలో దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొని సరస్వతీ దేవి పూజలను నిర్వహించి చిన్నారుల చేత మొదటి అక్షరాలు దిద్దించి,వారికి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు పిల్లలలో విద్యాసక్తిని పెంచేలా, సాంస్కృతిక వారసత్వాన్ని చాటేలా ఉంటాయన్నారు. జ్ఞానానికి ఆధిదేవత అయిన సరస్వతీ దేవిని ఆరాధించి, చిన్నారులకు చదువులో విజయం కలగాలని దీవించాలన్నారు. వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం వల్ల చదువులో రాణిస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంగన్వాడీలను ప్రీ-ప్రైమరీ పాఠశాలలుగా మారుస్తున్న తరుణంలో పిల్లలను విద్య వైపు ఆకర్షించడానికి ఒక మంచి మార్గంగా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్ర కోమలత, అంగన్వాడీ టీచర్లు ఎరుకలి అంజమ్మ, ఈదునూరి సులోచన, చిన్నారుల తల్లులు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం

మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడన్నారు. ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న ఆయన,నేతాజీ కలలు ఇంకా నెరవేరలేదని పేర్కొన్నారు. నేటి యువత కలిసి ఆయన ఆశయాలను సాధించాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.తద్వారా ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు వీరబోయిన రాజం వార్డు మెంబర్లు కరువారి శంకర్ ఈర బోయిన నరేష్ పిట్ల శ్రీమతి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్ద వేణి వెంకట్ యాదవ్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నాగారం శ్రీశైలం దండ బోయిన మీను మాజీ వార్డు సభ్యులు పిట్ల బాబు బండ రమేష్ తో పాటు ఇతర పాల్గొన్నారు

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 23 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ, జయంతి వేడుకలను పురస్కరించుకొని, బిజెపి పార్టీ గూడూరు మండల శాఖ ఆధ్వర్యం లో పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్ చేసిన వీరోచిత పోరాటం వలనే మనకు స్వాతంత్రం సిద్ధించిందని ఆ మహనీయుని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు మల్లయ్య గౌడ్, గూడూరు 10 వ వార్డు నెంబర్ వినోద సురేష్, కోరే అనిల్, వాంకుడోత్ రమేష్, గొడుగు మునేష్, మేరుగు సునీత, మంచిక మొగిలి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా చందంపేట సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట. జనవరి 23 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం. చందంపేట గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రాల చిన్నారులతో పెద్దమ్మ ఆలయంలో సూపర్వైజర్ అంజమ్మ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వసంత పంచమి పురస్కరించుకొని 30 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ, స్వామి, మౌనిక లావణ్య గౌతమి, అంగన్వాడి టీచర్లు స్వప్న ,జ్యోతి, భవాని, పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేతాజీ త్యాగమే నేటి భారతానికి ప్రేరణ





-డాక్టర్ కే లక్ష్మణ్ ఘట్కేసర్?లో ఘన నివాళులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 23 తెలంగాణ పత్రిక

రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ వారి ఖేలో ఇండియ వరంగల్ పర్యటనలో భాగంగా ఘట్కేసర్ వందన హోటల్ సమీపంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ జయంతిను పురస్కరించుకొని నేతాజీ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ"సుభాష్ చంద్రబోస్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదు భారత యువతకు ధైర్యం దేశభక్తి ఆత్మగౌరవాన్ని నేర్పిన మహానాయకుడు 'మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అనే ఆయన నినాదం నేటికీ ప్రతి భారతీయుడి హృదయాన్ని కదిలిస్తుంది దేశం కోసం త్యాగం చేయాలనే భావనను నేతాజీ మన రక్తంలో నింపారు" అని తెలిపారు ఇలాంటి మహానాయకుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు

## లేబర్ కోడ్ లు రద్దుచేయాలి-సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి12సమ్మె నోటీసులు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 23





దేశంలో కోటి మందికి పైగా ఉన్న స్కీం వర్కర్లు వీరిలో 90 శాతం మందికి పైగా మహిళా కార్మికులు దశాబ్దాలు తరబడి దేశ ఆర్థిక ,సామాజిక ప్రగతికి సేవనందిస్తున్నప్పటికీ వీరికి చట్టబద్ధమైన హక్కులు కల్పించడం, కనీస వేతనాలు అమలు చేయడం వంటి ఎటువంటి హక్కులను కూడా లేబర్ కోడుల్లో ప్రస్తావించలేదని ,అసలు స్కీం వర్కర్లు అనే పేరు కూడా లేబర్ కోడుల్లో ఎక్కడా లేదని ఇది ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ఆమోదించిన తీర్మానాలకి పూర్తి వ్యతిరేకంగా లేబర్ కోడులు ఉన్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి విమర్శించారు. పిబ్రవరి12న జరిగే సమ్మెలో పాల్గొంటున్నామని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ డి డబ్ల్యు ఓ కి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో విద్యా శాఖ ఏడి కి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డి ఎంఠ హెచ్ ఓ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు ఈ సందర్భంగా శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి పద్మ మాట్లాడుతూ స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోకోటిమంది,స్కీం వర్కర్లు పనిచేస్తున్నప్పటికి వారికి కనీస వేతనాల ప్రస్తావన కూడా లేదని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న కనీస వేతనాలు చట్టాన్ని, సంఘం పెట్టుకునే హక్కును, నెల నెల వేతనాలు ఇవ్వాలనే హక్కును లేబర్ కోడుల ద్వారా తొలగించారని కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయే విధంగా లేబర్ కోడలు ఉన్నాయని వీటిని రద్దు చేసే అంతవరకు కార్మిక ,కర్షక ఐక్య పోరాటాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. సంగం పెట్టుకునే హక్కు సమస్యలపై పోరాడే హక్కు లేకుండా చేస్తున్నారని వారు విమర్శించారు ఫిబ్రవరి 12వ తేదీన సమ్మెను జయప్రదం చేయాలని జిల్లాలో ఉన్న అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో పాటు ఆయా రంగాలలో లబ్ధిదారులని పేద ప్రజలను సైతం సమ్మెలోకి తీసుకురావాలని అన్నారు .లేబర్ కోడులపై బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో తనకున్న మందబలాన్ని ఉపయోగించి లేబర్ కోడులను అమలు చేయాలని కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఈ చర్యలను ప్రతిఘటించేందుకు ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వటం జరిగిందని పేర్కొన్నారు. పేదలకు రైతులకు సబ్సిడీలు కల్పిస్తున్న ప్రస్తుత విద్యుత్ విధానాన్ని రద్దుచేసి నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం ప్రజా వ్యతిరేకమైన చర్యాన్ని విమర్శించారు నూతన విద్యుత్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని సమ్మెను జయప్రదం చేయడం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సిఐటియు పిలుపునిచ్చింది. బ్రిటిష్ వాడిని ఎదిరించి సాధించుకున్న హక్కులు సంఘం పెట్టుకునే హక్కు సమిష్టి బేరసారాల హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని ఈచర్యలు యాజమాన్యానికి మేలు చేస్తాయని కార్మికులకు తీరని నష్టం చేస్తాయని పేర్కొన్నారు. తక్షణమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు రాజ్యలక్ష్మి అంగన్వాడి జిల్లా నాయకులు అచ్చమ్మ మిద్దె మిల్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట నర్సమ్మ అరుణ సుభద్ర ఆశా జిల్లా అధ్యక్షులు ఝాన్సీ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 23, తెలంగాణ పత్రిక




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ యువనాయకులు శ్రీ నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి వేములవాడ అడాహాక్ కమిటీ సభ్యులు ఒ టి.ఎన్.ఎస్.ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ, యువగలం పేరుతో ప్రజాయాత్ర చేసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి కార్యకర్తలలో ధైర్యాన్ని నింపి నూతన ఉత్తేజాన్ని నింపిన యువ నాయకులు నారా లోకేష్ అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మిద్దె ప్రకాష్, బత్తుల ప్రదీప్, ప్రవీణ్ గౌడ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మూడు కోట్లకు పైగా విలువగల ఫోన్లు రికవరీ చేశాం

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి , జనవరి 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో బాధితులు పోగొట్టుకున్న 127 ఫోన్లను పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రికవరీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శుక్రవారం పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు.

**రూ.3 కోట్లకు పైగా విలువైన**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూగతేడాది రూ.3 కోట్ల విలువైన 1,834 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించామన్నారు. ఇప్పటివరకు రూ.7.05 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగించామన్నారు. గత 15 రోజుల్లో రూ.20.32 లక్షల విలువైన మొబైల్ ఫోన్లను స్పెషల్ డ్రైవ్ ద్వారా రికవరీ చేశామన్నారు. మొబైల్ కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఫోన్ పోతే ఆందోళన వద్దని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే సీఈఐఆర్ పోర్టల్? ద్వారా తిరిగి పొందవచ్చని తెలిపారు. రికవరీ అయిన ఫోన్లను బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఫోన్లు తీసుకెళ్లాలని సూచించారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం

-ఆర్థిక భారంలో ఉన్న సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేదూ

-ప్రజా ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు..

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో

- బిఎమ్మెల్యే దొంతి.





నర్సంపేట జనవరి 23 తెలంగాణ పత్రిక

ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సిటిజెన్ క్లబ్ లో 7 మండలానికి సంబంధించిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు.కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు.పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి







**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 23**

ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు.రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్?మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు.రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026లో ఇల్లంతకుంట విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

**-స్మార్ట్ గ్లౌజ్ ప్రాజెక్టుతో ద్వితీయ స్థానం సాధన**

**ఇల్లంతకుంట జనవరి 23 తెలంగాణ పత్రిక**





ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా స్థాయి సైన్స్ ఫెయిర్?లో తమ ప్రతిభను చాటుకున్నారు. గాడియం స్కూల్, కొల్లూర్?లో నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026లో ఇల్లంతకుంట జెడ్పీహెచ్?ఎస్ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం)గా పనిచేస్తున్న గైడ్ టీచర్ వి. మహేష్ చంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు వడ్నాల రేష్మ, పండుగ సహస్ర రూపొందించిన "స్మార్ట్ గ్లౌజ్" ప్రాజెక్టు న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది.ఈ స్మార్ట్ గ్లౌజ్ పరికరం పక్షవాతానికి గురై మాట్లాడలేని వ్యక్తులకు, పుట్టుకతో మూగవారికి, ఇతర కారణాలతో మాటల ద్వారా తమ అవసరాలను చెప్పలేని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చేతికి ధరించే గ్లౌజ్?కు వివిధ రకాల సెన్సార్లను అమర్చి దీనిని రూపొందించారు. బొటనవేలికి అమర్చిన మెయిన్ సెన్సార్ ఇతర నాలుగు వేళ్లకు ఉన్న సెన్సార్లను తాకినప్పుడు, అవసరానికి సంబంధించిన సందేశం మానిటర్?పై కనిపించడమే కాకుండా లౌడ్ స్పీకర్ ద్వారా వినిపిస్తుంది.అలాగే పేషెంట్ ఇచ్చిన సంకేతాలను మెసేజ్ రూపంలో వారి లొకేషన్?తో పాటు సంబంధిత వ్యక్తులకు పంపించే విధంగా ఈ డివైస్ పనిచేస్తుంది. విద్యార్థులు రూపొందించిన ప్రత్యేక అప్లికేషన్?లో పేషెంట్ పూర్తి వివరాలు నమోదు చేయడం ద్వారా హెల్త్ రిపోర్టులు, ముందస్తు వైద్య చర్యల సూచనలు కూడా అందుబాటులోకి వస్తాయి.ఈ స్మార్ట్ గ్లౌజ్?ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో ఐసీయూ కూడా వినియోగించవచ్చు. ఒక నర్సు ఆధ్వర్యంలో పలువురు పేషెంట్లు ఉండే పరిస్థితుల్లో, పేషెంట్ల అవసరాలను సకాలంలో గుర్తించి నర్సులకు తెలియజేయడం ద్వారా మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది. ఇంట్లో ఉన్న మాట్లాడలేని పేషెంట్లకు కూడా ఇది ఎంతో సహాయకారిగా నిలుస్తుంది.ఈ విశిష్ట ప్రాజెక్టుతో సౌత్ ఇండియా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, గ్రామ సర్పంచ్ మామిడి రాజు, ఉపసర్పంచ్ నాగరాజు శర్మ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# వసంత పంచమి పూజలు, ఉపాధ్యాయులకు సన్మానం

**నంగునూరు, జనవరి 23(తెలంగాణ పత్రిక):**





వసంత పంచమి పండుగను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్దూంపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాలలోని సరస్వతి విగ్రహానికి పాఠశాల తెలుగు పండితులు ఆదిరాల సాయినాథ శర్మ వైదిక నిర్వహణలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అభిషేకం అనంతరం విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మాజీ ఛైర్మన్ గంగరబోయిన అనురాధ, రవి దంపతుల సహకారంతో పులిహోర, పాయసం అందించారు. విద్యార్థులకు పెన్నులు అందించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా బీజేపీ నాయకుడు వాసర యాదమల్లు సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప గౌరవం అని నాయకులు యాదమల్లు అన్నారు. సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు జీడిపల్లి సురేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, దుద్దెడ పరశు రాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య, తడకంటి రాజు,కల్లూరి నర్సింలు, విజయలక్ష్మి, లీల, పూజ, సుమలత, పంచాయతీ కార్యదర్శి దర్శి కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్లు పద్మ, ఆయా చందన, గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, నాయకులు బట్ట బాలరత్నం, శేరి సురేందర్ రెడ్డి, మాయోజు చక్రపాణి, అచ్చిన మల్లయ్య, జెల్ల పోచయ్య, తాటికొండ రాజు, అమ్మ ఆదర్శ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ పాకాల యాదమ్మ, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు పలారపు పరమేశ్వర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటరు ప్రతిజ్ఞ చేశారు. వసంత పంచమి పురస్కరించుకొని నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు సర్పంచ్ సంగు పురేందర్, ఉప సర్పంచ్ చిలుకల తిరుపతిరెడ్డి తదితరులు విద్యార్థులకు పలుకలను పంపిణీ చేసి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కత్తుల భవాని, కాచగోని లావణ్య, నాయకులు చిలకల పెద్ద తిరుపతిరెడ్డి, బెదురు నరసింహులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-అధికారులతో సమావేశం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 23, తెలంగాణ పత్రిక**





ఈ నెల 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను రెవెన్యూ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, వారికి ఆహ్వానం పంపించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి అధికారులను నియమించాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి, విద్యార్థులకు త్రాగు నీటిని సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఏర్పాట్ల పరిశీలన**

భారత గణతంత్ర దినోత్సవ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో చేస్తున్న ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి పరిశీలించారు. గ్రౌండ్ లో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసారు. వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల వెంకటేశ్వర్లు, ఏఓ రాంరెడ్డి, తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా నారా లోకేష్ 43వ జయంతి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 23 తెలంగాణ పత్రిక**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్ లో శ్రీ మహంకాళి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి కృష్ణారెడ్డి సత్యనారాయణ జంగారెడ్డి మరియు తెలుగు యువత నాయకులు బజారు హేమంత్ గౌడ్ నాగరాజు పాల్గొనడం జరిగింది

# సరస్వతి మాతకు ఘనంగా అభిషేక పూజలు

**-వసంత పంచమి వేడుకలు**

**-చదువుల తల్లికి అభిషేకాలు**

**నర్సంపేట జనవరి 23 తెలంగాణ పత్రిక**

నర్సంపేట పట్టణం యందు దివి 23 జనవరి 2026 శుక్రవారం రోజున అయ్యప్ప టెంపుల్ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం నందు ఆలయ సేవ చారిట్రబుల్ ట్రాస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆదేశాల మేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్ సరస్వతి మాతకి మాఘ మాస తొలి శుక్రవారం వసంత పంచమి వేడుకల ఏర్పాటులో సరస్వతి మాత విగ్రహానికి ఆలయ అర్చకులు శివ అంకిత్ పూజ నిర్వహణలో పాలు పెరుగు తేనె నెయ్యి పలు రకాల పండ్లు పంచామృతం చే అభిషేక పూజలు నిర్వహించగా ఆలయం నుండి పలు రకాల పుష్పాలు నూతన వస్త్రాలు చే భక్తులు తీసుకువచ్చిన నూతన వస్త్రాలు రాత పుస్తకాలు కలములు విద్యార్థులు అలంకరించగా చదువుల తల్లి సరస్వతికి ఘనంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించగా భక్తులకు ప్రసాద వితరణ చేయగా పలు గ్రామాల భక్తులు తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా పాల్గొని తమ పిల్లలకు తొలుత అక్షర విద్యాభ్యాసం ప్రారంభ పూజలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు సైఫా సురేష్ దొడ్డ రవీందర్ చింతల నిరంజన్ మల్యాల రాజు దొడ్డ మనోహర్ రమేష్ సర్వేశం ఆలయ కమిటీ బృందం, మేనేజర్ దేశి రాము పలు గ్రామాల భక్తులు పాఠశాలల కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నేటి ఓటు రేపటి మన భవిష్యత్తు

**-తహసిల్దార్ మారుతి రెడ్డి**


**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 23**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తహసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓటరు ప్రతిజ్ఞ ద్వారాభారత ప్రజాస్వామ్యంపై విశ్వాసం,భయం, లాలచం, ఒత్తిడి లేకుండా ఓటు హక్కు వినియోగం, ఎన్నికల ప్రక్రియలో నైతిక విలువలు పాటించడం, లాంటి విషయాలలో అవగాహన పెరుగుతుందని తెలియజేశారు ప్రజాస్వామ్యంలో పౌరుల బాధ్యత,యువ ఓటర్లలో అవగాహన, స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలకు బలాన్నిస్తుంది అని తెలిపారు దేశ ఐక్యత, సమగ్రత, శాంతి కాపాడటం భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా) స్థాపనైన ఈ రోజున ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను తెలియజేయడం, యువతను ఓటర్లుగా నమోదు చేయడం, బాధ్యతాయుతమైన ఓటింగ్?కు ప్రోత్సహించడం గురించి తెలియజేయడం తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మారుతి రెడ్డితో అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల డిఎస్పి ని కలిసిన పోసానిపేట గ్రామస్తులు

**కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 23**




జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామస్తులు జగిత్యాల జిల్లా డిఎస్పి డి. రఘు చందన్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు వివరాల్లోకి వెళితే కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము నిర్మాణం అవుతున్నందున విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు జగిత్యాల జిల్లాకు చెందిన టివి సత్యం ఆధ్వర్యంలో డీఎస్పిని కలిసి బ్రహ్మంగారి గుడికి మీ వంతు సహాయం ఇవ్వాలని కోరగా కోరిన 20 రోజుల లోపే 1500 ఫీట్ల ( దాదాపు 2 లక్షల 50 వేల విలువ గలిగిన)గ్రానైట్ పంపడం జరిగింది. డి.ఎస్.పి ని మర్యాదపూర్వకంగా కలిసి పోసానిపేట గ్రామస్తుల తరఫున విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు సాల్వతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు

## 'స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అగ్రగణ్యుడు నేతాజీ'


**సదాశివనగర్, జనవరి23(తెలంగాణ పత్రిక):**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అగ్రగణ్యుడని,దేశ యువతను సంఘటితం చేసి ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా స్వాతంత్ర్య సాధనకు సైనిక మార్గంలో పోరాటానికి నాయకత్వం వహించారని సదాశివనగర్ మండల విద్యాధికారి యోసేఫ్ అన్నారు.శుక్రవారం ధర్మారావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై ప్రతినిధుల సమక్షంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించి విద్యార్థులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు.అనంతరం ప్రసంగిస్తూ,"జైహింద్ నినాదంతో దేశాన్ని ఉర్రూతలూగించిన నేతాజీ,ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడిగా బ్రిటిష్ పాలకుల గుండెల్లో గుబులురేపారు.ఉన్నత చదువులు, ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ,వాటన్నింటిని త్యాగం చేసి దేశ సేవకే అంకితమైన మహాత్ముడు నేతాజీ సుభాస్ చంద్రబోస్" అని కొనియాడారు.ఆయన జీవితం నేటి యువతకు శాశ్వత ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై ప్రతినిధులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భిక్నూర్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం వృద్ధుల సన్మానం

**భిక్నూర్, జనవరి 23 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**



కామారెడ్డి జిల్లాభిక్నూర్ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక సీనియర్ సిటిజన్లను ప్రత్యేకంగా సన్మానించారు. ఎన్నో ఏళ్లుగా క్రమంగా తమ ఓటు హక్కు వినియోగం చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థకు తోడ్పడుతున్న వృద్ధులను షాలువాలు చుట్టి, పూలమాలలు వేసి అభినందించారు. యువత తమకు ఆదర్శంగా తీసుక్షోలని ఎంపికైన వృద్ధులు సందేశం ఇచ్చారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తగా ఓటర్ల జాబితాలో చేరిన యువ ఓటర్లను కూడా అభినందించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని, డబ్బు, మద్యం, కుల, మత ప్రలోభాలకు లోనుకాకూడదని అధికారులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు. భిక్నూర్?లో జరిగిన ఈ కార్యక్రమం వాతావరణాన్ని ఒక చిన్న పండుగలా మారిపోయేలా చేసింది.

## అమ్మాపురం గ్రామంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అమ్మాపురం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని ఐదు పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటు హక్కుపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన ఆయుధమని, దాని వినియోగంతోనే ప్రజల అభిప్రాయాలు పాలనలో ప్రతిబింబిస్తాయని నిర్వాహకులు వివరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, అలాగే బహిరంగ సమావేశాల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు నమోదు విధానం, ఓటు వినియోగంలో జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. యువత ఓటింగ్‌లో చురుకుగా పాల్గొంటేనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చురుకుగా పాల్గొని ఓటు విలువపై నినాదాలు చేశారు. ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుని బాధ్యత అని విద్యార్థులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ స్థాయి అధికారులు కవిత, సరోజ, అలివేలు, సరస్వతి, సిహెచ్.లయాకయ్య, జి.యాకయ్య తో పాటు స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన డాక్టర్ గుగులోతు రాజు

**నల్లబెల్లి జనవరి 23 తెలంగాణ పత్రిక**



నల్లబెల్లి మండల కేంద్రంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ గుగులోతు రాజు పింగిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కళాశాల విద్యాశాఖ, హైదరాబాద్ వారు ఆయన అకడమిక్ ప్రతిభ, బోధనా నైపుణ్యం, పరిశోధనా రంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో పాల్గొనడం, అలాగే విద్యార్థుల పట్ల చూపిన నిబద్ధతను గుర్తించి అసోసియేట్ ప్రొఫెసర్?గా పదోన్నతి కల్పించారు.ఈ సందర్భంగా రుద్రగూడెం గ్రామ ప్రజలు డాక్టర్ గుగులోతు రాజు ని ఘనంగా అభినందించారు. ఆయన పదోన్నతి గ్రామానికి గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి, విద్యార్థులకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ గుగులోతు రాజు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తారని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# నేతాజీ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేతాజీ యూత్ ఫెస్టివల్

**సిరిసిల్ల(తెలంగాణ పత్రిక):**




నేతాజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన సిరిసిల్లలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని నేతాజీ యూత్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం, ఆయన దేశభక్తి, త్యాగాలను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థిని--విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీదర్ రావు గారు మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్?ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత ఆశయాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రావు గారు మాట్లాడుతూ, విద్యార్థులు తాము చేరుకోవాలనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జూపల్లి పృథ్వీదర్ రావు, కరస్పాండెంట్ నాయిని జగన్ మోహన్ రావు ప్రిన్సిపాల్ రేశం శ్రీకాంత్, డైరెక్టర్ జూపల్లి పద్మాదేవి, అధ్యాపకులు, విద్యార్థిని--విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాలి

**-జనగామ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరు జితేందర్ రెడ్డి**

**దేవరుప్పుల, జనవరి 23 (తెలంగాణ పత్రిక):**




విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని జనగామ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరు జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల్లో శక్తి, సామర్థ్యాలను పెంపొందించుటకు ప్రభుత్వం నూతన వరవడిని అవలంబిస్తోందన్నారు. తమ పిల్లలు ప్రతిరోజు కళాశాలకు వచ్చే విధంగా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులకు చక్కటి బోధన అందించి ఉత్తీర్ణులు అయ్యేందుకు కృషి చేసే బాధ్యత తమ అధ్యాపకులపై ఉందన్నారు. విద్యార్థుల యొక్క జీవితానికి ఇంటర్ తొలి మెట్టు అని, విద్యార్థి దశలో బాగా కష్టపడి చదువుకున్నట్లయితే రేపటి భవిష్యత్తు మంచిగా ఉంటుందన్నారు. కళాశాలకు తమ పిల్లలు ప్రతి రోజు వస్తున్నారా లేదా తెలుసుకునే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు పునర్జన్మని స్తారన్నారు. కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి అన్నవు యాకన్న ఈ కళాశాలలో ఇంటర్ విద్యను పూర్తిచేసుకుని తరువాత డిగ్రీ, పీజీ, పీహెచ్డీ, పూర్తి చేసి ఇటీవల విడుదల చేసిన గ్రూప్ త్రీ ఫలితాలలో ఉద్యోగం సాధించారని గుర్తు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి అదే కళాశాల ఇంటర్ కమిషనరేట్లో, ఉద్యోగం చేయటం చాలా గర్వంగా ఉందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు బాగా చదివేటట్లు చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ముఖ్యంగా అందరి ముఖ్యమైన శత్రువు సెల్ఫోన్, ఈ సెల్ఫోన్ కు దూరంగా ఉండి పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు అవుతారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అరుణాకర్, కళాశాల పూర్వపు విద్యార్థి అన్నెపు యాకయ్య, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తెలంగాణ చూపంతా కరీంనగర్ కార్పొరేషన్ వైపే

**- మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం**

**- పార్టీ నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్**

**కరీంనగర్ టౌన్,జనవరి23(తెలంగాణ పత్రిక)**



కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈసారి బీజేపీకి మంచి వాతావరణం ఉందని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారిని సాదరంగా ఆహ్వానించడంతోపాటు కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గెలిచే అవకాశమున్న చోట పార్టీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో బీజేపీ నేతల సమావేశం జరిగింది. 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అట్లాగే 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి తన అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లరమేశ్, సీనియర్ నేతలు ఓదేలు, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ పుల్లెల పవన్, బోయినపల్లి ప్రవీణ్, గుజ్జ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సదర్భంగా సమావేశానికి హాజరైన నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీలో పార్టీ నిర్ణయమే ఫైనల్. పార్టీ కంటే పెద్దోళ్లు ఎవరూ లేరు. ఎవరున్నా లేకున్నా పార్టీ కొనసాగుతుంది. గతంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండే ఇప్పుడు వరుసగా 3సార్లు అధికారంలో కొనసాగుతోంది అని చెప్పారు. దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ వారసత్వ కుటుంబ రాజకీయాలతో దేశాన్ని కుంటుపడేసిందన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీని ఈ దేశంలో లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ నాయకత్వంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో కసితో పనిచేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కసితో పనిచేస్తున్న జిల్లాల్లో కరీంనగర్ అగ్రస్థానంలో ఉంది. ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్ లో కరీంనగర్ జిల్లా కార్యకర్తల భాగస్వామ్యం చాలా ఎక్కువ. కరీంనగర్ కార్యకర్తల సహకారంవల్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సక్సెస్ అయిన. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఎదురు చూస్తోంది"అని పేర్కొన్నారు.బీజేపీకి అద్భుతమైన మంచి వాతావరణం ఉంది. ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు రావడానికి సద్ధంగా ఉన్నారు. వాళ్లను రానీయకుండా కొందరు అడ్డుకోవాలనుకుంటున్నారు. ఇది సరికాదు. కరీంనగర్ మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకోవాలంటే అందరం కలిసి పనిచేయాలి"అని కోరారు. కరీంనగర్ మేయర్ సీటును కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, అందుకోసం దేనికైనా తెగించడానికి సిద్ధపడదామని చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తాకిడి ఎక్కువగా ఉందని, ఒక్కో డివిజన్ కు 20 మందికిపైగా టిక్కెట్ ఆశిస్తున్నారని చెప్పారు. గెలిచే అవకాశమున్న చోట పాత కార్యకర్తలకే తప్పనిసరిగా టిక్కెట్లు ఇస్తామని, కష్టపడినా గెలిచే అవకాశం లేనిచోట ప్రత్యామ్నాయం చూస్తామని తెలిపారు. వివిధ సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, టిక్కెట్లు రానివారిని సముదాయించాల్సిన బాధ్యత జోన్ అధ్యక్షులు, పార్టీ నేతలపైనే ఉందని చెప్పారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు బీజేపీలోకి వచ్చినా వాళ్లకే టిక్కెట్లు గ్యారంటీగా ఇస్తామనే అవకాశమే లేదు. అంతిమంగా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు కేటాయింపు ఉంటుంది అని స్పష్టం చేశారు.

## భూమి కోల్పోయిన దళితులకు ఒకే చోట ప్రత్యామ్నాయ భూమి కేటాయించాలి

**తెలంగాణ పత్రిక జనవరి 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**



ఖమ్మం రూరల్ మండలం, సర్వే నంబర్ 171 లో దళితులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చిన పట్టా భూములను నర్సింగ్ కళాశాల మరియు జీడీఖ కళాశాలల నిర్మాణాల కోసం స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో, భూమి కోల్పోయిన దళిత కుటుంబాలకు నష్టపరిహారంగా ఒకే ప్రాంతంలో ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలని కోరుతూ ఈ రోజు అనగా 23-01-2026 న ఖమ్మం రూరల్ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. భూములు కోల్పోయిన దళితులందరికీ విడివిడిగా కాకుండా ఒకే దగ్గర భూమిని కేటాయిస్తే జీవనోపాధి, సామాజిక భద్రత కలుగుతుందని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గొడ్డుగోర్ల బుచ్చిరాములు, ఏపూరి నానయ్య, గొడ్డుగోర్ల శ్రీను, సిరిపురపు బొందయ్య, సిరిపురపు భద్రయ్య, కోట శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ బిల్లుల ఆమోదంకై కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 23, తెలంగాణ పత్రిక**



బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు చట్టాలను తేవడం జరిగిందని బీసీ నేత మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలో పెండింగ్?లో ఉన్న బీసీ బిల్లుల అమలుకు బీసీ నేతలు పొన్నం ప్రభాకర్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్‌లు అఖిలపక్షంతో కేంద్రంపై ఒత్తిడి పెంచాలని పొలాస నరేందర్ డిమాండ్ చేశారు.బీసీ బిల్లుల ఆమోదంకై పార్లమెంటును స్తంభింప చేయాలని, అవసరమైతే ఢిల్లీని దిగ్బంధించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ వర్గాలు, మేధావులు, సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, రచయితలు తమ వెంట ఉంటారని ఆయన అన్నారు.బీసీ నేతలు ముందుండి ఉద్యమాన్ని నడిపించాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలాగే బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు ఉద్యమం ఉధృతం చేయాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలను నిర్వహిస్తామని పలు మార్లు పదే పదే ప్రకటించి, సర్పంచ్ ఎన్నికలు జరపడం, మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయడాన్ని పొలాస నరేందర్ తీవ్రంగా ఖండించారు.కేంద్రంతో రాజకీయ పోరాటం, కోర్టులతో న్యాయపోరాటం చేసి చట్టబద్ధ రిజర్వేషన్లను సాధించాలని ఆయన డిమాండ్ చేశారు.